# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ · జనం · జన శ్రేయస్సే మా ధ్యేయం

సంపుటి : 01 సంచిక : 273, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -31 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఇంద్రకీలాద్రిపై నయా దందా..



విజయవాడ, జనవరి 30: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయంపై మరోసారి దళారుల కన్నుపడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారు దళారులు. గతంలో వీల్ చైర్లలో, నడవలేని స్థితిలో ఉన్నవారిని, వృద్ధులు, వికలాంగులను బురిడీ కొట్టించి మరీ డబ్బులు వసూలు చేసిన దళారులు తాజాగా కొత్తరకం దందాకు తెరలేపారు. వీరి టార్గెట్ వీఐపీలే. వారికి అమ్మవారి దర్శనం కల్పిస్తామని మాయ మాటలు చెప్పి వారి నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

## మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం



- ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద మంటలు
- కాలిపోయిన 15 గుడారాలు
- ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదన్న అధికారులు

ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మరోసారి అపశృతి చోటుచేసుకుంది. ప్రయాగ్‌రాజ్ సెక్టార్

## హెలికాప్టర్‌ను ఢీకొట్టిన విమానం.. 18 మంది మృతి



అమెరికాలోని వాషింగ్టన్ లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. 64 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ విమానం.. మిలిటరీ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. దీంతో రెండూ పక్కనే ఉన్న పోటోమాటిక్ నదిలో కూలిపోయాయి. ఈ దుర్ఘటనలో ఇప్పటి వరకూ 18 మృతదేహాలను వెలికి తీసినట్లు అధికారులు

## జగన్ మళ్లీ సీఎం అవుతారు... టీడీపీ కార్యకర్తల తాట తీస్తాం: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



- వైసీపీ నేతలు, కార్యకర్తలను ప్రభుత్వం వేధిస్తోందన్న పెద్దిరెడ్డి
- వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కార్యకర్తల భరతం పడతామని హెచ్చరిక
- వైసీపీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదన్న పెద్దిరెడ్డి

టీడీపీ కార్యకర్తలను బెదిరిస్తూ మాజీ మంత్రి, వైసీపీ నేత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుందని, జగన్ మళ్లీ సీఎం అవుతారని, అప్పుడు టీడీపీ కార్యకర్తల తాట తీస్తామని హెచ్చరించారు. వైసీపీ నేతలు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తోందని అన్నారు. మిగతా..2లో

# మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

- ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్
- ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్ అని వ్యాఖ్య
- మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు
- దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009 కేటాయింపు



వివరాలు 2లో..

అమరావతి: 'మన మిత్ర' ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు..



- పునరుద్ధరణకే ప్రాదాన్యం : కేంద్ర మంత్రి కుమారస్వామి
- ప్లాంట్‌ను పునరుద్ధరించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.
- జులైలో ప్లాంట్‌ను సందర్శించిన తరువాత ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, పునరుద్ధరించడానికి చర్యలు మిగతా..2లో

## కేజ్రీవాల్ ఇరికించాలనుకొని.. ఇరుక్కుపోయారా?



- ఢిల్లీ అధికార పీఠాన్ని అందుకోవాలని వ్యూహాత్మకంగా అడుగులు
- యమునా నదిలో హరియాణ ప్రభుత్వం విషం కలుపుతోందంటూ ఆరోపణలు

న్యూఢిల్లీ, జనవరి30: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మరికొద్ది రోజుల్లో జరగనుంది. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తోంది. ఇక బీజేపీ మాత్రం ఈ ఎన్నికల్లో కేజ్రీవాల్ పాలనకు గండికొట్టి.. ఢిల్లీ అధికార పీఠాన్ని అందుకోవాలని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దీంతో ఈ రెండు పార్టీల మధ్య ప్రధాన పోరు జరగనుంది. అలాంటి వేళ..

మిగతా..2లో

## ఢిల్లీలోని పంజాబ్ సీఎం ఇంట్లో సోదాల కోసం పోలీసులు వచ్చారు: అతిషి ఆరోపణ

- ఎక్స్ వేదికగా ఆరోపణలు చేసిన అతిషి
- బీజేపీ చేసిన తప్పులను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శ
- అతిషి ఆరోపణలను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం
- ముఖ్యమంత్రి నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు రావడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం



ఢిల్లీలోని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు వచ్చారంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి నివాసంలో సోదాల కోసం పోలీసులు రావడం ఆమ్ ఆద్మీ పార్టీ విమర్శలకు దారితీసింది. ముఖ్యమంత్రి నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు రావడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ చేస్తున్న తప్పులను, ఆ పార్టీ నేతలను మాత్రం పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీజేపీ నేతలు పట్టపగలు డబ్బు, పాదరక్షలు వంటి వస్తువులు పంచుతూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నా పోలీసులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటిపైకి మాత్రం సోదాల కోసం రావడం దారుణమని అన్నారు. అయితే, ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. పంజాబ్ ముఖ్యమంత్రి నివాసంలో ఎలాంటి సోదాలు నిర్వహించలేదని స్పష్టం చేసింది. మిగతా..2లో

## బీజేపీ అభ్యర్థి పాదాలకు నమస్కరించిన ప్రధాని మోదీ...

- బహిరంగ సభలో బీజేపీ అభ్యర్థి రవిందర్ సింగ్ నేగి పాదాలకు మోదీ నమస్కారం
- రవిందర్ సింగ్ నేగి పాదాలకు మూడుసార్లు నమస్కరించిన ప్రధాని
- ప్రస్తుతం పట్‌పర్‌గంజ్‌లోని వినోద్ నగర్ నుంచి కార్పొరేటర్‌గా ఉన్న నేగి



ఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ అభ్యర్థి పాదాలకు నమస్కరించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. నిన్న ఢిల్లీలో బీజేపీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ సభలో ప్రధాని నరేంద్ర మోదీతో సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వేదికపై ఉన్న ప్రధాన మంత్రి మోదీ వద్దకు పార్టీ అభ్యర్థి రవీందర్ సింగ్ నేగి వచ్చి, ప్రధాని పాదాలకు నమస్కారం చేశారు. వెంటనే ప్రధాని మోదీ అతడిని అడ్డుకుని, రవీందర్ పాదాలకు మూడుసార్లు నమస్కరించారు. రవీందర్ సింగ్ నేగి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా ఉన్నారు. పట్‌పర్‌గంజ్‌లోని మిగతా..2లో

## గన్‌మ్యాన్ లేకుండానే ప్రజల వద్దకు ఎమ్మెల్యే..



- "ప్రజలారా ప్రశ్నించండి... మీరు ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం మీకోసమే పనిచేస్తుందంటూ"
- " నన్ను ఎన్నుకున్న మీకు నాకు మధ్య.. మధ్యవర్తులు ఉండరు" అని ఎమ్మెల్యే స్పష్టం
- అనేక ప్రాంతాల్లో తిరిగిన తనకు అలాంటిదేం లేదని ప్రజలు నేరుగా చెప్పారు

కృష్ణా, జనవరి 30: ఎమ్మెల్యే అంటేనే ఆయన చుట్టూ గన్‌మెన్‌లు, వ్యక్తిగత సిబ్బంది, కార్యకర్తలు ఉంటారు. ఎక్కడికి వెళ్లిన ఆయన వెంట భద్రతా సిబ్బంది ఖచ్చితంగా ఉంటారు. ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి పనులు చేసినా, మిగతా..2లో

## హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

- హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా? అని నిలదీత
- కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు కార్పొరేటర్ల గొంతు నొక్కుతారా? అని ఆగ్రహం
- అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరిక



జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్‌పై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించినందుకు కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని, కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకు గెంటేస్తారా? అని నిలదీశారు. గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా, మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు

## కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడింది : ఎమ్మెల్సీ కవిత

- కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు.
- గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు.
- రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది.



నిజామాబాద్ : కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. అర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్ధిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని

# ఢిల్లీలోని పంజాబ్ సీఎం ఇంట్లో సోదాల కోసం పోలీసులు వచ్చారు: అతిషి ఆరోపణ

ఈ అంశంపై రిటర్నింగ్ అధికారి ఓపీ పాండే మాట్లాడుతూ, అక్కడ నగదు పంపిణీ అందిందని తెలిపారు. దీంతో, తాము అక్కడకు వెళ్లి విచారణ చేసి వెనక్కి వచ్చామని తెలిపారు. సీవిజిల్ యాప్ ద్వారా తమకు ఫిర్యాదు అందిందని వెల్లడించారు.

# మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం

22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 15 గుడారాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. దాదాపు పదిరోజుల క్రితం రెండు గ్యాస్ సిలిండర్లు పేలి భారీగా మంటలు చెలరేగిన ఘటనలో 18 టెంట్లు కాలిపోయాయి. అంతేకాకుండా, నిన్న జరిగిన తొక్కిసలాటలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

# హెలికాప్టర్‌ను ఢీకొట్టిన విమానం.. 18 మంది మృతి

తెలిపారు. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బందితో కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. బుధవారం రాత్రి 8.30 గంటల సమయంలో రోనాల్డ్ రీగన్ ఎయిర్‌పోర్టు లో దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. దీంతో భారీ శబ్ధంతో అవి రెండూ నదిలో కుప్పకూలాయి. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఆ విమానాన్ని పీఎస్ఏ నిర్వహిస్తున్నది. సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రయాణికుల కోసం నదిలో గాలిస్తున్నారు. కాగా, ఈ ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. విమానాల రాకపోకలు నిలిపివేశారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడింది : ఎమ్మెల్సీ కవిత

కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్దతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# బీజేపీ అభ్యర్థి పాదాలకు నమస్కరించిన ప్రధాని మోదీ...

వినోద్ నగర్‌కు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2020 మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాపై పోటీ చేసి, కేవలం 2 శాతం ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2022లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిపై 2 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు.

# జగన్ మళ్లీ సీఎం అవుతారు... టీడీపీ కార్యకర్తల తాట తీస్తాం: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సోషల్ మీడియా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. గ్రామ స్థాయిలో కూడా వైసీపీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కార్యకర్తల భరతం పడతామని హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తలపై చేసిన దాడులకు కచ్చితంగా ప్రతిదాడులు ఉంటాయని చెప్పారు. తమ తడాఖా ఏందో రుచి చూపిస్తామని అన్నారు. ఇకపై ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని జగన్ చెప్పారని... ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు.

# హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

తమ కార్పొరేటర్ల గొంతును నొక్కుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతోం దన్నారు. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామన్నారు. అరెస్ట్ చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగ దొక్కాలని చూస్తే, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు

## మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలు సవరించాలని నిర్ణయం

## గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సవరణలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

## రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద రద్దీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ఈ మేరకు రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలను సవరించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆయా ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీల విలువల పెంపు లేదా తగ్గింపునకు అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కొన్ని చోట్ల రద్దీ నెలకొంది. కొన్ని చోట్ల రాత్రి వేళల్లో కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. అయితే గత వైసీపీ ప్రభుత్వం విలువలను భారీగా పెంచిందని భావించిన ఏపీ ప్రభుత్వం, వీటిని సవరించాలని నిర్ణయించింది.

# గన్‌మ్యాన్ లేకుండానే ప్రజల వద్దకు ఎమ్మెల్యే..

ప్రజలను కలిసినా మీడియాలో వచ్చేస్తుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఎమ్మెల్యే మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తించారు. ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ప్రజల వద్దకు వెళ్లారు ఎమ్మెల్యే. బైక్‌పై వీధుల్లో తిరుగుతూ ప్రజలతో ముచ్చటించారు. ద్విచక్రవాహనంపై తిరుగుతున్న ఎమ్మెల్యేను వీడియో తీసిన కొందరు వాహనదారులు దాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే.. బైక్‌పై తిరుగుతూ ఆయన చేసిన పనులేంటో ఇప్పుడు చూద్దాం. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "ప్రజలారా ప్రశ్నించండి... మీరు ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం మీకోసమే పనిచేస్తుందంటూ" ద్విచక్ర వాహనంపై గుడివాడ వీధుల్లో తిరిగారు ఎమ్మెల్యే. గన్ మ్యాన్, వ్యక్తిగత సిబ్బంది లేకుండానే రాము పర్యటించారు. రోడ్ల వెంబడి చిరు వ్యాపారులు, దుకాణదారులు, టీ స్టాల్స్, హోటళ్లకు వెళుతూ ప్రజలతో మాట్లాడారు. రాము వెంట ఆఖరికి మీడియాను గాని అధికారులను కానీ ఎవరిని రానివ్వకుండా ప్రత్యక్షంగా ప్రజల వద్దకు వెళ్లి వాళ్లతో ముచ్చటించారు.. " నన్ను ఎన్నుకున్న మీకు నాకు మధ్య.. మధ్యవర్తులు ఉండరు" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడేందుకే వెళుతున్నా అంటూ మీడియాకు తెలియజేశారు. తాను అడిగిన ప్రశ్నలకు ప్రజలు సంతృప్తికరమైన సమాధానాలు ఇస్తున్నారన్నారు. గుడివాడలో కొన్ని వర్గాల నుంచి టీడీపీకి చెందినవారు డబ్బులు వసూలు చేస్తున్నారనే ప్రచారంపై ప్రజలను నేరుగా ప్రశ్నించినట్లు తెలిపారు. అనేక ప్రాంతాల్లో తిరిగిన తనకు అలాంటిదేం లేదని ప్రజలు నేరుగా చెప్పారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు.



# 'మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో ఈరోజు మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పేరుతో 3,132 కి.మీల పాదయాత్ర చేశాను. ఈ ఆలోచన యువగళం పాదయాత్ర నుంచి మొదలైంది. నా ప్రసంగాలు చూస్తే మీకు అర్థమవుతుంది. ఒక బటన్ నొక్కితే సినిమా చూస్తున్నాం, భోజనం వస్తోంది, క్యాబ్ వస్తుంది. ఒక బటన్ నొక్కితే ప్రభుత్వం ఎందుకు ప్రజల వద్దకు రాదనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఆ ఛాలెంజ్ ను నేను స్వీకరిస్తున్నాని ఆనాడు చెప్పా. అందుకే 'మన మిత్ర' ప్రజల చేతిలోని ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించడం జరుగుతోంది అని మంత్రి లోకేశ్ అన్నారు.

## ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్

యువగళం పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఉదయం బస్సు దిగి పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి మళ్లీ తిరిగి బస్సు ఎక్కేవరకు ప్రజలతో, కార్యకర్తలతో, నాయకులతో ఉన్నా. వారి సమస్యలు విన్నా. రైతులు, మహిళలు, విద్యార్థులు, కులవృత్తుల వారిని కలవడం జరిగింది. వారంతా ఒక్కటే అడిగారు.. కుల ధృవీకరణ పత్రం ఇన్నిసార్లు ఎందుకు తీసుకోవాలి అని. ఆదాయ ధృవపత్రం కోసం మళ్లీ అధికారుల వద్దకు ఎందుకు వెళ్లాలని అడిగారు. పవర్ బిల్లు చెల్లించాలంటే ఎందుకు సీమ్ లెస్ గా చెల్లించలేకపోతున్నాం? బస్సు ఎక్కిన తర్వాతే ఎందుకు టికెట్ తీసుకోవాలి? ముందే తీసుకోకూడదా? అని పదేపదే నన్ను అడిగారు. గత ఐదేళ్ల పాలనలో సర్టిఫికెట్లు రానివ్వకుండా చేశారు. దుగ్గిరాల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థికి నాటి ప్రభుత్వం కావాలని సర్టిఫికెట్ ఇవ్వలేదు. వ్యవస్థలో లోపాలను సరిచేయాలని భావించా. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో మొదలైంది. ప్రతి ఇంట్లో, జేబులో స్మార్ట్ ఫోన్ ఉంది. 60 శాతం మందికి స్మార్ట్ ఫోన్ ఉంది. వారంతా వాట్సాప్ ఇన్ స్టాల్ చేసుకుంటారు. వాట్సాప్ తో వర్క్ చేయాలని యువగళం పాదయాత్ర సమయంలోనే అనుకున్నా. దీంతో మెటా ఇండియా హెడ్ సంధ్య గారిని కలిసి మాట్లాడడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా ఇన్ని సేవలు ఒకే ప్లాట్ ఫాం ద్వారా తీసుకురాలేదు. ప్రభుత్వ పరంగా కూడా ఎక్కడా లేదు. మీరు చేయగలుగుతారా? అని అడిగారు. గతేడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మెటా సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ రోజు నేను ఛాలెంజ్ ను స్వీకరించాను. డిసెంబర్ నాటికి లాంఛ్ చేస్తామని చెప్పడం జరిగింది. ఎంఓయూ జరిగిన మూడు నెలల 9 రోజుల తర్వాత లాంఛ్ చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

## మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ కు 36 శాఖలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఇది చాలా క్లిష్టతరమైన పని. మొదటి విడతలో 161 పౌర సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రెండో విడతలో 360 పౌర సేవలు ప్రారంభిస్తాం. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సాప్ గవర్నెన్స్. రియల్ టైంలో ధృవపత్రాలు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. సర్టిఫికెట్లు అందజేసినప్పుడు వాటిపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఏపీ గవర్నమెంట్ వెబ్ సైట్ కు ఆ లింక్ వెళ్తుంది. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదు. బ్లాక్ చైన్ టెక్నాలజీ కూడా త్వరలోనే తీసుకురావాలని మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు నెంబర్ సెలెక్షన్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, ఎండోమెంట్ సర్వీసులతో పాటు అనేక సర్వీసులు తీసుకువచ్చాం. రెండో దశలో ఏఐ బాట్, వాయిస్ ద్వారా కూడా అమలు చేస్తాం. ప్రపంచంలోనే వాట్సాప్ గవర్నెన్స్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రం మనది. దీనికి మరింత మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉంది. ఇంకా నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. లోటుపాట్లు సరిచేసుకుని మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దుతాం. రియల్ టైం గవర్నెన్స్ లో కూడా అన్ని శాఖల నుంచి సమాచారాన్ని తీసుకుని క్రోడీకరిస్తున్నాం. డేటా లేక్ క్రియేట్ చేసి సీమ్ లెస్ సర్వీసెస్ అందిస్తాం. గత మూడు నెలలుగా మా టీం అహర్నిశలు కష్టపడ్డారు. గత 15 రోజులుగా టెస్టింగ్ చేస్తున్నాం. ఇంకా మెరుగులు దిద్దాలని నాకు అర్థమైంది. ఇదొక ప్రయాణం. ఆరు నెలల్లో ఐడియల్ ప్రొడక్ట్ గా తీర్చిదిద్దుతాం. అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నా. ఆరు నెలల్లో ఎంతమార్పు వస్తుందో ప్రజలే చూస్తారు అని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లాడుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉంది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సాప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. 'మన మిత్ర' ద్వారా 161 పౌర సేవలను ప్రతి ఒక్కరికీ అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సాప్ గవర్నెన్స్ ను రూపొందించాం. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం చాలా కృషిచేశామన్నారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి మన మిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. వాట్సాప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్ పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడా లేదు. 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. హాయ్ అని టైప్ చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం 161 రకాల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఆర్టీజీఎస్ సీఈవో కె. దినేశ్ తదితరులు పాల్గొన్నారు.



# కేజ్రీవాల్ ఇరికించాలనుకొని.. ఇరుక్కుపోయారా?

మొదటి పేజి తరువాయి

ఈ ఇరు పార్టీల మధ్య యమునా నది అంశం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. గత ఎన్నికల వేళ.. తమ పార్టీ అధికారంలోకి వస్తే యమునా నదిని క్లీన్ చేస్తామంటూ ఢిల్లీ నగర ప్రజలకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టమైన హామీ ఇచ్చారు. అలా అధికారంలోకి వచ్చిన ఆయన.. ఆ తర్వాత ఆ హామీని మరిచిపోయారు. అయితే మళ్లీ ఎన్నికల నగారా మోగడంతో గతంలో ఇచ్చిన ఈ హామీ మళ్లీ ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్‌కు గుర్తుకు వచ్చింది. దీంతో ఆ హామీని మళ్లీ ఆయనే తెరపైకి తీసుకు వచ్చారు. దీనిని రాజకీయ లబ్ధి కోసం వాడుకుని ఎన్నికల్లో గెలవాలని ఆయన ఆశించారు. అందులోభాగంగా బీజేపీని ఇరుకున పెట్టాలనుకున్నారు. కానీ ఆయన ఇరుకున పడిపోయారనే ఆ చర్చ అయితే పొలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది.

## ఇంతకీ ఏం జరిగిందంటే..?

హరియాణా నుంచి ఢిల్లీ మీదుగా యమునా నది ప్రవహిస్తోందన్నారు. దీంతో హరియాణ పరిశ్రమల్లోని వ్యర్థాలను యమనా నదిలో కలుపుతోన్నారంటూ కేజ్రీవాల్ ఆరోపణలు గుప్పించారు.

## సీఎం అతిషి కీలక ఆరోపణలు

ఇది పక్కా వాస్తవమంటూ ఢిల్లీ సీఎం అతిషి స్పష్టం చేశారు. అంతేకాదు..ఈ నీటిలో అమ్మోనియా శాతం అధికంగా ఉందన్నారు. ఈ నీటిని శుద్ధి చేయడం చాలా కష్టతరమని ఆమె పేర్కొన్నారు. నీటిలో అమ్మోనియా స్థాయి 1 పీపీఎమ్ వరకు ఉంటే.. ఢిల్లీ జల్ బోర్డు శుభ్రం చేయగలదన్నారు. కానీ ఆ నీటిలో 700 శాతం మేర అమ్మోనియా ఉందని.. ఈ నీటిని శుభ్రం చేయడం కష్ట సాధ్యమని సీఎం అతిషి వివరించారు. ఈ నేపథ్యంలో ఈ నీటిని ప్రజలకు సరఫరా చేస్తే.. వారి ప్రాణాలకు ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు.



## కేజ్రీవాల్ మరో అడుగు ముందుకేసి..

మరోవైపు కేజ్రీవాల్ ఒక అడుగు ముందుకు వేసి.. యమునా నదిలో హరియాణ ప్రభుత్వం విషం కలుపుతోందంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ నీరు తాగితే ఢిల్లీ ప్రజలు చాలా మంది చనిపోతారన్నారు. ఈ నీటిని శుద్ధి చేయలేని విధంగా యుమునను సదరు ప్రభుత్వం విషపూరితం చేసిందంటూ ఆరోపణలు గుప్పించారు.

## ఖండించిన బీజేపీ.. హర్యానా సీఎం మండిపాటు..

ఈ ఆరోపణలపై హర్యానాలోని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై హర్యానా సీఎం నాయబ్ సింగ్ సైనీ సైతం స్పందించారు. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ చేసిన ఈ తరహా ఆరోపణలను ఖండించారు. తమ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పరిశ్రమల వ్యర్థాలను యమునా నదిలోకి వదులుతోందంటూ ఆప్ చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. వాస్తవానికి విరుద్ధంగా ఆరోపణలు గుప్పించడం కేజ్రీవాల్ నైజమంటూ హరియాణ సీఎం నాయబ్ సింగ్ సైనీ నిప్పులు చెరిగారు. ఈ తరహా ఆరోపణలు గుప్పించిన కేజ్రీవాల్.. హర్యానా ప్రజలతోపాటు ఢిల్లీ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పకుంటే మాత్రం అరవింద్ కేజ్రీవాల్‌పై పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. దీంతో ఆప్, బీజేపీల మధ్య మాటల యుద్ధం వాడి వేడిగా సాగుతోంది.

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా..

ఇక ఢిల్లీ పీఠం సొంతం చేసుకొనేందుకు ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులతోపాటు ఆ పార్టీలోని పలువురు కీలక అగ్రనేతలు సైతం ఎన్నికల ప్రచారాన్ని ప్రజల మధ్యకు వెళ్లి తమదైన శైలీలో నిర్వహిస్తున్నారు. మరోవైపు 2013 నుంచి వరుసగా ఢిల్లీ పీఠాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకొంటుంది. అలాంటిది ఈ సారి ఎలాగైనా బీజేపీ వశం కావాలనే లక్ష్యంతో కమలనాథులు దూసుకు వెళ్తున్నారు.

## ఎవరికి వారే విడి విడిగా..

70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి. దీంతో ఢిల్లీ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది. ఇక ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్ పార్టీ, ఆప్‌లు వేర్వేరుగా పోటీ చేస్తున్నాయి.

## ఆప్‌కు మద్దతుగా..

మరోవైపు ఈ కూటమిలో భాగస్వామ్య పక్షమైన సమాజవాదీ పార్టీ అధినేత అఖిలేష యాదవ్‌తోపాటు ఆ పార్టీ ఎంపీలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇక ఇదే కూటమిలో మరో భాగస్వామ్య పక్షమైన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ప్రముఖ నటుడు శతృఘ్నసిన్హా సైతం ఆప్‌కు మద్దతుగా ఢిల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు..

మొదటి పేజి తరువాయి

అమరావతి, : విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడ్డ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరుగదని కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి కుమారస్వామి మరోసారి స్పష్టం చేశారు. ప్లాంట్‌ను పునరుద్ధరించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. ఇటీవల కేంద్రం విశాఖ స్టీల్‌కు ప్యాకేజీ ప్రకటించిన అనంతరం తొలిసారిగా విశాఖకు వచ్చిన మంత్రి కుమారస్వామితో పాటు మరో మంత్రి శ్రీనివాస వర్మకు ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఇద్దరు మంత్రులు, ఎంపీలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు. దాదాపు నాలుగు గంటలకు పైగా సంబంధిత అధికారులు, కార్మికులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ప్యాకేజీతో ప్లాంట్ సమర్ధ నిర్వహణ అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కుమార స్వామి మాట్లాడారు. 2030లోపు విశాఖ ప్లాంట్ 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ తమకు లక్ష్యంగా నిర్దేశించారని వివరించారు. ప్రస్తుతం 35వేల కోట్ల అప్పులుగా ఉన్న ప్లాంట్‌ను పరిరక్షించేందుకు తాము అధికారంలోకి రాగానే రెండు విడతలుగా ఆర్థిక సహాయం అందజేసామన్నారు. జులైలో ప్లాంట్‌ను సందర్శించిన తరువాత ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటామన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు.



## రూ. 11,440 కోట్లు ప్యాకేజీ..

మొదటి, రెండు విడతలుగా విడుదల చేసిన నిధులతో బ్లాస్ట్ ఫర్నేస్ మొదలు పెట్టాం , దీంతో ఉద్యోగులు, కార్మికులు సమర్ధవంతంగా పనిచేయడంతో కేంద్రం మరో రూ. 11,440 కోట్లు ప్యాకేజీ ఇచ్చింది. ఇచ్చిన నిధులను ఏ విధంగా ఖర్చు చేసి స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి గురువారం సందర్శించామని తెలిపారు. వచ్చే జూన్, జులైలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై నయా దందా..

మొదటి పేజి తరువాయి

ఈ నయా దందాను ఆలయ అధికారులకు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వీఐపీల వద్ద నుంచి అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. అంతే కాకుండా ఆలయంలోని కొందరు సిబ్బంది ఈ దళారులకు సహకరిస్తున్నట్లుగా వెలుగులోకి వచ్చింది. కనకదుర్గమ్మ కొలువై ఉన్న పుణ్యక్షేత్రంలో మరోసారి దళారుల దందా బయటపడింది. దేవస్థానంతో సంబంధం లేని ఓ వ్యక్తి.. భక్తుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు ఆలయ సిబ్బంది గుర్తించారు. డిప్యూటీ శ్రీనివాస్ అనే దేవస్థానానికి సంబంధం లేని వ్యక్తి భక్తుల వద్ద డబ్బులు వసూలు చేస్తూ ఆలయ అధికారుల కంట పడ్డాడు. కనకదుర్గ నగర్ దర్గా వద్ద కాపుకాసి కారులో దిగిన భక్తులను టార్గెట్ చేసి భక్తుల దగ్గర దర్శనం పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో డిప్యూటీ శ్రీనివాస్ దందా తెలుసుకున్న దేవస్థానం అధికారులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## ఏపీలో భారీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్.. అత్యధికం ఎక్కడంటే

దేవస్థానానికి సంబంధం లేని ఈ వ్యక్తికి దేవస్థానం సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ సపోర్టు చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. వీఐపీ దర్శనాల కోసం సిబ్బందితో కలిసి శ్రీనివాస్ వసూళ్లకు పాల్పడినట్లు బయటపడింది. దుర్గమ్మ దర్శనం కోసం ఒక్కొక్కరి నుంచి దళారులు రూ.500 వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వెంటనే కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు డిప్యూటీ శ్రీనివాస్ అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. అలాగే శ్రీనివాస్‌కు మద్దతుగా నిలిచిన ఆలయ సిబ్బంది ఎవరనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు

## గిరిజన యువతి యువకులు

## ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. ఎస్ఐ ఇ నరసింహ మూర్తి



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని పోలీసు శాఖ ఆధ్వర్యంలో టాటా కంపెనీ కన్సల్టెన్సీ సంబంధించిన పలు సంస్థలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని రాజవొమ్మంగి ఎస్ఐ ఇ నరసింహ మూర్తి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉద్యోగ అవకాశాల్లో జీతం 18959/- ఉంటుందని,అందులో భాగంగా ఫిబ్రవరి 1 తేదీన రంపచోడవరం,3వ తేదీన చింతూరు లో ఇంటర్వ్యూలు ఉంటాయని టెన్త్, ఇంటర్,ఐటిఐ ,డిప్లొమా,డిగ్రీ తదితర చదువురులు చదువుకొని ఉన్న ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతి యువకులు 18 సంవత్సరాలు నిండి 26 సం.వయస్సు గలవారు రాజవొమ్మంగి,రంపచోడవరం చింతూరు పోలీసు స్టేషన్ లలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు ఫిబ్రవరి 1వ తేదీన రంపచోడవరం కేంద్రంలో ఇంటర్వ్యూలు ఉంటాయని,3వ తేదీన చింతూరు కేంద్రంలో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలుపుతూ సర్టిఫికెట్లు, బయోడేటా ఫాం,మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఇంటర్వ్యూ కేంద్రాలకు తీసుకొని వెళ్ళాలని మీడియా ద్వారా ఆయన తెలియజేశారు ఈ సదవకాశాన్ని నిరుద్యోగ గిరిజన యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



శంకరపట్నం (జనం రిపోర్టర్ ):శంకరపట్నం మండలం కేశవపట్నంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం శాంతియుతంగా పోరాటం చేసి ఆంగ్లేయుల చేతిలో చిక్కుకున్న భారతదేశానికి స్వేచ్ఛ వాయువులు కల్పించాడని కొనియాడారు. అయన సేవలు మన భారత దేశంలోనే కాకుండా దక్షిణాఫ్రికలో కూడా తనదైన శైలిలో పోరాటం చేసి అదర్శంగా నిలిచాడని అన్నారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మత్స్యగిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ తణుకు ప్రభాకర్, బాబన్న, అల్లెంకి తిరుపతయ్య, మనోహర్, సత్యనారాయణ,బండారి తిరుపతి, ఒడిశాల రాజ కొమురయ్య, ఆరిఫ్, సదానందం,బుచ్చయ్య, వీరయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# దొనెలపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ మెడికల్ క్యాంపు



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాధమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని దొనెలపాలెంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో సిబ్బంది మాట్లాడుతూ వ్యాధులు నివారణ చర్యల్లో భాగంగా దోమ తెరలు వాడాలని తెలిపారు సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోగులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుష్మా, కృష్ణవేణి,శ్రీనివాస్,శివ కనకరాజు,ఎఎన్ఎంలు అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన జాన్ వెస్లీ కి ఘనంగా సన్మానం



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీని గురువారం హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో అమరచింత సిపిఎం మండల నాయకులు గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రాజు తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఈ శ్యామ్ సుందర్ భక్తరాజు విజయ్ అరుణ్ సిఐటియు నాయకులు రవి నిశాంత్ ఇమానుయేలు నేపోల్ యిర్మీయా జాన్ తదితరులు పాల్గొన్నారు. వనపర్తి జిల్లా మరచింత గ్రామ నివాసి జాన్ వెస్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉంటూ. సంగారెడ్డిలో జరిగిన సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలో సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయిన సందర్భంగా అయనకు బొకేలు ఇస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్లకొండ గ్రామనికి ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 30 లక్షలు

## ఎంపీ నిధులు 10 లక్షలు నిధులు మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం సహకారంతో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిధులు..!!

## 40 లక్షల నిధులతో సీసీ రోడ్లు పనులు ప్రారంభించిన బిజెపి పార్టీ సీనియర్ పార్టీ నాయకుడు గోపాల్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు బి గాలయ్య.!!







వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్ ):నవాబుపేట్ మండల ఎల్లకొండ గ్రామంలో బిజెపి పార్టీ కేంద్రం ప్రభుత్వం ఆధీనంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశర్ రెడ్డి ఆశీస్సులతో కేంద్రం నిధులు 40 లక్షలతో సీసీ రోడ్ పనులు ప్రారంభం చేయడం జరిగింది. ఎల్లకొండ గ్రామంలో ప్రతి వార్డులో మట్టి రోడ్డు లేకుండా సీసీ రోడ్డుతో పనులు పూర్తి గా చేసి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు.ఎల్లకొండ గ్రామ బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, బిజెపి పార్టీ దళితమోర్చా జిల్లాఅధ్యక్షుడు బి.గాలయ్య, నవాబుపేట్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు చంద్రకాంత్ ఆధీనంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఎల్లకొండ గ్రామానికి సిసి రోడ్డు నిధుల కొరకు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆశీస్సులతో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో నిధులు మంజూరం కొరకు మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం చెయ్ శక్తులతో కృషి చేశారని గాలయ్య పేర్కొన్నారు. వారి ఆశీస్సులతో ఎల్లకొండ గ్రామానికి ఎన్ ఆర్ జి ఎస్ నుండి 30 లక్షల మంజూరు మరియు చేవెళ్ల ఎంపీ నిధులనుండి 10 లక్షల నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన శుభ సందర్భంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఒక ఎల్లకొండ గ్రామానికి కాకుండా నవాబుపేట మండల పరిధిని ప్రతి గ్రామానికి ఎంపీ నిధులు 20లక్షల నుండి 50 లక్షల వరకు నిధులు మంజూరు చేసినట్లయితే నవాబుపేట మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని గాలయ్య మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సింగీతం చంద్రకాంత్,బీజేపీ దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు గాలయ్య,సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి మల్లేశం, మధుసూదన్ రెడ్డి,అశోక్, గోపాల్ రెడ్డి, మహేందర్ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది....

# ఇంటర్ డిగ్రీ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలి ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



ఆత్మకూర్ వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఆత్మకూరులోని ఇంటర్ డిగ్రీ కళాశాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే రాఘవ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. గురువారం ఆయన ఆత్మకూరు పర్యటనలకు వచ్చిన సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయుల గదుల కొరత టాయిలెట్స్ కాంపౌండ్ నిర్మాణం చేయాలని కోరారు. అలాగే జూనియర్ కళాశాలలో మూత్రశాలలు లేవని వెంటనే నిర్మాణం చేయాలని ఎమ్మెల్యేకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నారు.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపథకం నీ సద్వినియోగం చేసుకోండి..!!

## బి జె వై ఎమ్ యువ నాయకులు పత్తేపురం మణికంఠరెడ్డి.

## వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీకార్యదర్శి సారా జగన్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం నీ సద్వినియోగం చేసుకోవాలని బి జే వైఎం యువనాయకులు పత్తేపురం మణికంఠరెడ్డి సూచించారు.ఇది కుల వృత్తికి సంబంధించిన వాళ్ళు అర్హులు మంగల,చాకలి, కుమ్మరి, వడ్ల,కమ్మరి, వడ్డే,చెప్పులు కుట్టే వాళ్ళు,గంపలు అల్లేవాళ్ళు,తాపీ మేస్త్రి ( తాపీ మేస్త్రి కింద ఎవరైనా సరే పెట్టుకోవచ్చు) తాపీ మేస్త్రి పని చేసే వాళ్ళు. కులాలకు చెందిన వారు. దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు,పాన్ కార్డు,అకౌంట్ బుక్ మొబైల్ నెంబర్ కి లింక్ ఉండాలి.దరఖాస్తు చేసుకున్న వెంటనే మీకు 5 నుంచి 7 రోజుల వరకు శిక్షణ ఇచ్చి బ్యాంక్ ద్వారా ఒక లక్ష రూపాయలు లోన్ ఇస్తారు. కేంద్ర ప్రభుత్వం నీరు పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



చొప్పదండి, (జనం రిపోర్టర్ ):తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గుమ్లాపూర్ గ్రామానికి చెందిన పెరుమండ్ల శ్రీనివాస్ (40) గీత కార్మిక వృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం కల్లు తీసేందుకు తాటి చెట్టు పైకి ఎక్కిన శ్రీనివాస్ అకస్మాత్తుగా పై నుండి జారి కింద పడటంతో స్థానికులు గమనించి తీవ్ర గాయాలతో ఉన్న శ్రీనివాస్ ను కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని గుమ్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల రాజా గౌడ్ తెలిపారు.

# గుంటూరు సౌత్ DSP గారిని మర్యాదపూర్వకముగా కలిసిన ప్రజాసంకల్ప వేదిక రాష్ట్ర అవినీతి విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ అన్నంగి వేణుగోపాల్.



గుంటూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు సౌత్ భానోధయ గారిని ప్రజాసంకల్ప వేదిక రాష్ట్ర అవినీతి విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ అన్నంగి వేణుగోపాల్ మర్యాద పూర్వకముగా కలిసి శాలువాతో సత్కరించారు.తరువాత సౌత్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కొన్ని గ్రామాలలో ఉన్న సమస్యలను డిఎస్పి గారి కి వివరించి ఆ సమస్యలను త్వరతగతిన పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అడిగినారు. డిఎస్పి గారు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరిస్థామని తెలియచేశారు.

# అమర వీరుల సంస్మరణ దినోత్సవం మరియు, మహాత్మా గాంధీజీ వర్ధంతి.



పెదకాకాని ((జనం రిపోర్టర్ ):ఈరోజు అమర వీరుల సంస్కరణ దినోత్సవం మరియు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహాత్మా గాంధీ గారిని ఒకసారి దేశం కోసం చేసిన సేవలను ఒకసారి గుర్తు చేసుకున్నారు అలాగే మన దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన స్వతంత్ర సమరయోధులు ఒకసారి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు, పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు వెంటనే అమలు చేసేటట్లు చూడాలని మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం అమరచింత పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిపించు మహాత్మ అంటూ ఆయనకు నమస్కరించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడు ఘన నివాళులు అర్పించారు.ఈ కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించేటట్లు చూడాలని మహాత్మా గాంధీ విగ్రహానికి విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను ఇప్పటివరకు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు.420 హామీల్లో కొన్ని అయినా అమలు చేసే తెలివినివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థించారు.తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకుఅమరచింత పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సంబంధించి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్ నాగభూషణం గౌడ్, ఎస్సే రాజు రమేష్ ముదిరాజ్ అక్కల నరసింహులు అబ్రహం గౌడ్ చిన్న బాలరాజు జింక రవి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సల్బత్తాపూర్ గ్రామంలో, నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణం, నిమ్మకు నిరె త్తినట్లు వ్యవహరిస్తూన్న పంచాయతీ రాజ్ అధికారులు,తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : బంటారం (జనం రిపోర్టర్ ):వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం,సల్బుత్తాపూర్ గ్రామంలో నాసిరకంగా సీసీ రోడ్లు నిర్మించారు కాంగ్రెస్ నాయకులు. ఇదేంటని మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడిగితె మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని సమాదానం ఇచ్చారు. అదేవిదంగా ఈ సీసీ రోడ్ల నిర్మాణంలో, ఇసుక లేకుండా, కేవలం కంకర డస్ట్ తో,క్వాలిటీ లేకుండా వేశారు.గ్రామస్తులు, యూవకులు ప్రశ్నించగా మాకు వికారాబాద్ ఎమ్మెల్యే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, 30 లక్షల రూపాయాల పనులే ఇచ్చారు, మరి ఎం చెయ్యాలి, మా ఇష్టం ఉన్నట్టు వేస్తాము, మాకు కూడా మిగలాలి కదా అన్నట్టు నిస్సందేహ్యంగా సమాధానం చెప్పడం జరిగింది. ఈ రోడ్ల నిర్మాణం విషయంలో,పంచాయతీ అధికారులు సీసీ రోడ్లను పరిశీలించి, క్వాలిటీ కంట్రోల్ కు షాంపుల్ పంపించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఒక బంట్వారం మండలంలోని గ్రామాలు కాకుండా, వికారాబాద్ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ లలో, నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుంది. పంచాయతీ రాజ్ డి ఈ, ఈ ఈ, లు, తగు విచారణ జరిపి, క్వాలిటితో సీసీ రోడ్ల నిర్మాణం జరిగేలా చూడాలని అన్నారు.



లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని హెచ్చరించడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు వెంటనే అమలు చేసేటట్లు చూడాలని మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం అమరచింత పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిపించు మహాత్మ అంటూ ఆయనకు నమస్కరించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడు ఘన నివాళులు అర్పించారు.ఈ కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించేటట్లు చూడాలని మహాత్మా గాంధీ విగ్రహానికి విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను ఇప్పటివరకు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు.420 హామీల్లో కొన్ని అయినా అమలు చేసే తెలివినివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థించారు.తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకుఅమరచింత పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సంబంధించి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్ నాగభూషణం గౌడ్, ఎస్సే రాజు రమేష్ ముదిరాజ్ అక్కల నరసింహులు అబ్రహం గౌడ్ చిన్న బాలరాజు జింక రవి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో ఫిబ్రవరి 3న సామూహిక అక్షరాభ్యాసాలు

## అక్షరాభ్యాస కరపత్రాల ఆవిష్కరణ



చొప్పదండి, (జనం రిపోర్టర్ ):చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా నిర్వహించే సామూహిక అక్షరాభ్యాసాల కరపత్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్,ట్రస్మా నాయకులు ఆవిష్కరించారు.ఈ మేరకు ఫిబ్రవరి 3న వసంత పంచం ఉండడంతో ఆలయ ఆలయ కమిటీ ట్రస్మా ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం ఏర్పాట్లను చేశారు.ఈ సందర్భంగా కరపత్ర ఆవిష్కరణ చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మాట్లాడుతూ....భక్తులు వసంత పంచమి రోజున అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ మాట్లాడుతూ..సోమవారం ఫిబ్రవరి 3న ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తామని తెలిపారు.ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు సాయంత్రము పల్లకి సేవ ఉయ్యాల సేవ ఉంటాయని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరుమల్ల గంగయ్య గౌడ్,రెయిన్బో ఈవెంట్ నిర్వాహకులు గంధం నరేష్,ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రము ఆనంద్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్,కోశాధికారి కునమల్ల దేవానంద్,కరస్పాండెంట్లు నాగోతు వినోద్ కుమార్,తమ్మడి కనకరాజు,బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్:- చేవెళ్ల శాసనసభ్యులు “కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి షాబాద్ (జనం రిపోర్టర్ ): చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు “కాలే యాదయ్య షాబాద్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో షాబాద్ మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన .34,03,944/- (రూపాయలు ముప్పైనాలుగు లక్షల మూడువేల తొమ్మిదివందల నలభైనాలుగు)విలువ గల 34 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్లి చెక్కులను అందజేశారు.సీఎం సహాయనిది నిరుపేదల పాలిటవరం...అనంతరం షాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన .2,63,000/- (రూపాయలు రెండులక్షల అరవైమూడు వేలు)విలువ గల 7 ముఖ్యమంత్రి సహాయనిది ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## ఫిబ్రవరి 7న వెయ్యి గొంతుకలు లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి- బెజ్జంకి అనిల్




శంకరపట్నం(జనం రిపోర్టర్ ):ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విలేకరుల సమావేశంలో గురువారం ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రతి మండలం నుంచి ప్రతి మాదిగ బిడ్డ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ చేసి మాదిగల రుణం తీర్చుకోవాలి. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలన్నారు. వెయ్యి గొంతుకలు లక్ష డబ్బులు కార్యక్రమంలో మన శంకరపట్నం మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్ ):కుత్బుల్లాపూర్ నియోజకవర్గంనిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ సాయి బాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గురువారం రోజున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఈరోజు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ఎస్ శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదీర్ రెడ్డి, అరవింద్ నాయుడు, రాములు నాయక్, ఇంద్రజిత్, సల్మాన్ రాజ్, రంగయ్య, మల్లికార్జున్, రవీందర్, తులసి దాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధి 77 వర్ధంతి.




పొన్నూరు (జనం రిపోర్టర్ ):భారతదేశ జాతిపిత, భారతదేశ స్వాతంత్ర సమర యోధుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మా గాంధీ) 77 వర్ధంతి ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు,తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. గురువారం తెనాలి లో నాజర్ పేట గాంధీ పార్క్ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 02 గుజరాత్ లోని పోర్ బందర్లో ఒక్క సామాన్య సాంప్రదాయక కుటుంబంలో జన్మించారు 13 ఏండ్ల వయస్సులో అప్పటి ఆచారము ప్రకారము కస్తూరిబాయి తో వివాహం జరిగింది. 19 సంవత్సరాల వయస్సులో 1888 లో న్యాయశాస్త్ర విద్యాభ్యాసానికి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఇంగ్లాండ్ వెళ్ళారు. ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు ప్రజలందరు అతన్ని మహాత్ముడిని, జాతిపిత అనీ గౌరవిస్తారు సత్యము అహింస మోహన్ దాస్ కరంచంద్ గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1948 జనవరి 30న మరణించారు ఇంతటి మహనీయుని ప్రతి ఒక్క భారతీయ పౌరుడు స్మరించుకోవాలి అనీ కందుల వేణు వర్ధన్ తెలిపారు.

## ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ను ఆవిష్కరించిన... జూలపల్లి ఎమ్మార్వో స్వర్ణ..



జూలపల్లి, (జనం రిపోర్టర్ ): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను జూలపల్లి మండలం ఎమ్మార్వో స్వర్ణ ఆవిష్కరించారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు జూలపల్లి మండల అధ్యక్షులు వోడ్నాల తిరుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో స్వర్ణ మేడం మాట్లాడుతూ..భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్,మెరుగు కనకయ్య,తదితరులు పాల్గొని జూలపల్లి మండల కేంద్రంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ 420 హామీలు 420 రోజులు పూర్తి మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రం



గుమ్మడిదల (జనం రిపోర్టర్ ):గుమ్మడిదల మున్సిపల్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి 420 రోజులు పూర్తయిన సందర్భంగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు రాజశేఖర్, హనుమంత్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వేణు, సంజీవరెడ్డి, మొగులయ్య, వెంకటేష్ గౌడ్, మంద భాస్కర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పి సంజీవరెడ్డి, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి, రవీందర్ రెడ్డి, సదానంద రెడ్డి, గోపాల్ మురళి, మహేష్, సుధాకర్ రెడ్డి, భాస్కర్, ఎండి గౌస్, చంద్రారెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, సత్తయ్య, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవాబుపేట పోలీస్ స్టేషన్లో ఆవరణలో జాతి పీత మాత్మ గాంధీ వర్ధంతి ఘనంగా జరిపిన ఎస్పై అరుణ్ కుమార్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): నవాబుపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అహింస హత్య గ్రహీతలే ఆయుధాలుగా అఖండ భారత వానికి స్వేచ్ఛ స్వాతంత్రాలు సాధించిన మహా గొప్ప నాయుడు సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మాత్మ గాంధీ అనిఅన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించిన నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ నరసింహా రెడ్డి, నిహారిక,పోలీస్ సిబ్బంది, సారా ప్రభాకర్, సారా జగన్, మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, నర్సింలు విజయ్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు




మక్తల్ (వనపర్తి జిల్లా ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మక్తల్ పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఒక్క నియోజకవర్గంలోని వివిధ మండలాలు గ్రామాల నుండి బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కార్యకర్తలు భారీ కేకును ఏర్పాటు చేశారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును మాజీ ఎమ్మెల్యే కట్ చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి



అమరచింత ఆత్మకూరు మునిసిపాలిటీ మాజీ చైర్ పర్సన్ లు మంగమ్మ నాగభూషణం గౌడు గాయత్రి రవికుమార్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే జన్మదిన పురస్కరించుకొని ఆయనకు శాలువా పూలమాలలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉమ్మడి మండలాల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ముదిరాజ్ రమేష్ బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్ మాజీ ఎంపీపీలు మొగిలి శ్రీధర్ గౌడ్ బంగారు శ్రీనివాసులు ఆత్మకూరు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఎస్సే రాజు నాగభూషణం గౌడ్ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు అబ్రహం తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు.



పొన్నూరు (జనం రిపోర్టర్ ): గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో గురువారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం గుంటూరు శాస్త్రవేత్తలు మునిపల్లె గ్రామంలో మొక్కజొన్న పంటలను సందర్శించారు. లాం ప్రధాన శాస్త్రవేత్త కీటక కీటక విభాగం డాక్టర్ ఎస్ వి ఎస్ గోపాలస్వామి, కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ జి.ఏ దయాన మునిపల్లె మొక్కజొన్న రైతు అయినటువంటి దాసరి కోటేశ్వరరావు రైతుతో మొక్కజొన్నలో ఎరువుల వాడకం గురించి అలాగే చీడపీడల సస్యరక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. కత్తెర పురుగు, మొక్కజొన్న కాండం తొలుచు పురుగు ఉనికిని గమనించి పురుగుమందు గుళికలు మొక్కజొన్న సుడులలో వేయడం మూలంగా పురుగు ఉధృతి చాలా తగ్గిందని తెలియజేశారు. మొక్కజొన్నకు నీటి యాజమాన్యం లో భాగంగా నీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలిపారు. మొక్కజొన్నలో అధికంగా యూరియాని వాడరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక మండల వ్యవసాయ అధికారి డేగల వెంకట్రామయ్య, రైతు సేవ కేంద్రం సిబ్బంది అరుణ సురేష్ బాబు , రైతులు హాజరైనారు.

## తెదేపా కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని వడ్డిముక్కల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త మాజీ సర్పంచ్, తలకొండపాటి చిన్న సుబ్బారావు ఇటీవల కాలంలో మృతి చెందారు. గురువారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సహకారంతో వారి కుటుంబాన్ని సందర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, చెల్లంశెట్టి సీతారామయ్య, రవి, మాణిక్యరావు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మునికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పొన్నూరు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ గుడి నందు గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిలీప్ మాట్లాడుతూ – మహాత్ముని జీవన విధానం, వారి భావజాలం ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయని, వారు జీవితాంతం ఆచరించి, ప్రపంచానికి అందించిన సత్యం, అహింస, సత్యాగ్రహ స్ఫూర్తి లు నేటి సమాజానికి ఉత్ప్రేరకాలు అని, వారి ఆలోచనలను భావి తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొందలపాటి శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ తనిఖీ చేసిన కమిషనర్,డి ఈ.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ ను గురువారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, డిఈ వెంకయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంటీన్ ప్రాంతంలో కలియ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. క్యాంటీన్ ను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి ప్రజలకు మంచి వాతావరణాన్ని కల్పించాలని ఆయన సిబ్బందిని హెచ్చరించారు. అలాగే ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. క్యాంటీన్లో వాష్ బేసిన్ శుభ్రపరిచి ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధన మేరకు క్యాంటీన్లో ఉన్న ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధి చిత్రపటాలు తొలగించాలని ఆదేశించారు.

## ఎన్టిపిసి సివిల్, ఆర్టికల్చర్ లో పనిచేస్తు సరియైన వేతనం లేక కొట్టుమిట్టాడుతున్న కార్మికులు....

### పెద్దపెల్లి జిల్లా ఐఎఫ్టీయు ప్రధాన కార్యదర్శి చిలుక.శంకర్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 30. ఎన్టిపిసి ప్లాంట్ లో, టౌన్షిప్ ఏరియాలలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రాస్ కటింగ్, సివిల్ విభాగాలలో వందలమంది కార్మికులు వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇట్టి కార్మికులు ఎండనక, వాన అనక అనేక కష్ట లను అనుభవిస్తూ పనిచేస్తున్నారు. కానీ ఇట్టి కార్మికులకు ఇప్పటివరకు కనీస వేతనాల జీవో ప్రకారం వేతనాలు గాని, పీఎఫ్ గాని, ఈఎస్ఐ సౌకర్యం కానీ ఇట్టి కార్మికులకు లేదు. ఇవి లేకపోవడం బాధాకర విషయం. రామగుండం ఎన్టిపిసి అంటేనే చట్టాలకు లోబడి కార్మికులకు రావలసిన చట్టపరమైన అన్ని హక్కులను ఇప్పించడంలో ముందుంటుంది. కానీ ఈ కార్మికులకు ఇవి ఇప్పించక పోవడం బాధాకర విషయం. ఇట్టి విషయంలో సంబంధిత కాంట్రాక్టర్లను జీవోప్రకారం వేతనాలు ఇవ్వాలని అడిగితే మేము ఇంతే ఇస్తాము ఇంతకంటే ఎక్కువ ఇవ్వలేము తక్కువ టెండర్ తీసుకున్నామని అంటున్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ఇవ్వాలని అడిగితె పిఎఫ్, ఈఎస్ఐ కడుతున్నాము అని అంటున్నారే తప్ప ఎక్కడ కూడా కట్టిన దాఖలాలు లేవు. రామగుండంలొ ఎన్టిపిసి యాజమాన్యం కార్మికులకు ఇవ్వవలసిన జీవో ప్రకారం వేతనాలు,పిఎఫ్, ఈఎస్ఐ ఇవ్వాలని కాంట్రాక్టర్లను ఒత్తిడి చేసి, కట్టించిన పరిస్థితి కొనసాగుతోంది కానీ ఈ కార్మికుల విషయంలో అలా జరగటం లేదు. ఇప్పటికైనా ఈ యొక్క కార్మికులకు చట్టపరంగా రావలసిన జీవో ప్రకారం వేదనాలు , పిఎఫ్, ఈఎస్ఐ అమలయ్యే విధంగా ఎన్టిపిసి యాజమాన్యం చొరవ తీసుకొని, సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా కార్మికులకు ఇప్పించి తగు న్యాయం చేయలని ఎన్టిపిసి యాజమాన్యానికి కార్మికుల తరపున ఐఎఫ్టీయు యూనియన్ విజ్ఞప్తి చేస్తుంది అని పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక.శంకర్ తెలిపారు.

## విజ్ఞాన్ ఫార్మసీలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ కాన్ఫరెన్స్



పొన్నూరు(జనం రిపోర్టర్ ):ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న ఇండస్ట్రీ అవసరాలు, టెక్నాలజీలకు అనుగుణంగా ఫార్మసీ సిలబస్ను డిజిటలైజ్ చేయబోతున్నామని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్%-% ఏ ఫ్యూచరిస్టిక్ అప్రోచ్" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ను " నెక్స్ట్జెన్ ఫార్మా కనెక్ట్%-%2025" అనే ఇతివృత్తంతో గురువారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించిన తర్వాత ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్కు సంబంధించిన సావనీర్ను విడుదల చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్ మాట్లాడుతూ పీసీఐ ద్వారా విద్యార్థులకు,




అధ్యాపకులకు సరికొత్త టెక్నాలజీలపైన ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు స్కిల్స్ పెంపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి నెలా 150 మంది విద్యార్థులకు ట్రైనింగ్ అందించడానికి వీలుగా ట్రైనింగ్ సెంటర్ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ అనేది వైద్యరంగంలో ఒక కొత్త దిశను ప్రవేశపెడుతోందని, ఇది రోగులకు సరైన చికిత్స అందించడంతో పాటు, అనవసరమైన దుష్ప్రభావాలను తగ్గించే అవకాశం కల్పిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు జరిగితే, ఆరోగ్య రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. జన్యు ప్రొఫైలింగ్ మరియు ఖచ్చితమైన చికిత్సల వైపు ప్రయాణిస్తున్నప్పుడు, రోగుల డేటాను రక్షించడం, సమానత్వాన్ని నిర్ధారించడం, మరియు నైతిక ప్రమాణాలను పాటించడం మన ప్రాధాన్యతగా ఉండాలన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎం.వెంకట రమణ మాట్లాడుతూ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ వలన జన్యుపరమైన విశ్లేషణ ద్వారా ఏ ఔషధం రోగికి అనుకూలమవుతుందో ముందుగానే అంచనా వేసి సరైన మందును అందించవచ్చునన్నారు. పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ అనేది వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోందన్నారు. ఈ పద్ధతిలో రోగుల జన్యుపరమైన, జీవక్రియ సంబంధిత అంశాలను విశ్లేషించి ప్రత్యేకమైన చికిత్సను అందించేందుకు శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. జన్యుపరమైన విశ్లేషణ ఆధారంగా క్యాన్సర్ రోగులకు ప్రత్యేకంగా రూపొందించిన ఔషధాలు అందుబాటులోకి వస్తున్నాయని, దీనివల్ల సాంప్రదాయ కీమోథెరపీ వల్ల కలిగే దుష్ప్రభావాలు తగ్గిపోతాయన్నారు. అనంతరం ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్లో ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్మెంట్, ఫార్మాకో జీనోమిక్స్ అండ్ ప్రెసిషన్ థెరపాటిక్స్, నానోటెక్నాలజీ అండ్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్, కంప్యుటేషనల్ టూల్స్ అండ్ ఏఐ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిజైన్, ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ క్లినికల్ ట్రయల్ డిజైన్స్ ఫర్ ప్రెసిషన్ థెరపాటిక్స్, రోల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ఇన్ టార్గెటెడ్ థెరపీ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్ రెడ్డి, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విల్లియం కారే, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస బాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, కన్వీనర్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# విస్సాపురం గ్రామ శివార్లలో మావోయిస్టు సోడి పొజ్జు అలియాస్ లలిత్ అరెస్టు



ఎటపాక(జనం రిపోర్టర్ ):అల్లూరిసీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం విస్సాపురం పంచాయతీ చెరువు గుంపు గ్రామ శివార్లలో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు సోడి పొజ్జు అలియాస్ లలిత్ ను ఎటపాక పోలీసులు అరెస్ట్ చేశారు.ఎటపాక పోలీసు స్టేషన్ లో ఎస్పీ అమిత్ బర్ధర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా గొంది గుడ గ్రామానికి చెందిన సోడి పొజ్జా అలియాస్ లలిత్ కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలను మందుపాతర పెట్టి హతమార్చాలనే ఉద్దేశ్యంతో మందుపాతర సామగ్రి తరలిస్తుండగా భద్రతా బలగాలకు పట్టుబడ్డాడు,10 సంవత్సరాల వయసులో పొజ్జా మావోయిస్టు పార్టీలో చేరాడు.2015 లో చత్తీస్ ఘడ్ రాష్ట్రములోని పిడిమేల్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు ,మావోయిస్టులుకు జరిగిన ఎదురు కాల్పుల్లో పాల్గొన్నాడు.ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.2017,2019 లో జరిగిన ఎదురు కాల్పుల్లో పాల్గొన్నాడు. జనవరి 2019 లో మూర్నర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో బులెట్ గాయం అయింది.2024 లో ఏసీయమ్ సభ్యుడిగా మావోయిస్టుపార్టీలో పదోన్నతో పొందాడు.అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలసిపోవడానికి లొంగిపోయిన మావోయిస్టులుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుంది అని ఎస్పీ వెల్లడించారు.ఈ సమావేశంలో కె.ధీరజ్ ఐపీఎస్ అడిషినల్ ఎస్పీ పాడేరు,జగదీష్ అడహళ్ళి ఐపీఎస్ ఓఎస్డీ,చౌరాసియా ఇన్స్పెక్టర్ సీఆర్పిఎఫ్ మరియు ఎటపాక సీఐ ఎం కన్నప్ప రాజు,ఎస్సై జి. అప్పలరాజు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జనం రిపోర్టర్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్.ఐ జి.అనూష




చొప్పదండి,(జనం రిపోర్టర్ ):చొప్పదండి ఎస్.ఐ గొల్లపెల్లి అనూష బుధవారం రోజున జనం రిపోర్టర్ జాతీయ తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ ఐ మాట్లాడుతు..పత్రికా రంగంలో తనదైన శైలిలో రానిస్తున్న పత్రిక జనం రిపోర్టర్ దిన పత్రిక అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనం పత్రిక రిపోర్టర్ గుంటి సంపత్,ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, తోడేటి విద్యాసాగర్,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి సమర శంఖారావం సభకు బయలుదేరిన నర్సంపేట విద్యార్థి శ్రేణులు

### బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



వరంగల్ (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లు వెంటనే చెల్లించాలని ప్రైవేటు యూనివర్సిటీలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ధర్నా చౌక్ ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వివిధ జూనియర్, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు మరియు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఒక బస్సు, నాలుగు వాహనాలలో బయలుదేరి వెళ్లడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా కార్యదర్శులు గాదెగోని బిక్షపతి గౌడ్, చెన్నూరి రవి ముదిరాజ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి కురుమ, తిమ్మంపేట మండల నాయకులు కొలిపాక సుధాకర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, యూత్ నాయకులు గోపగాని నాగరాజు, శీరంశెట్టి రాజేందర్, వేముల రాజేష్, మారపాక రమేష్, సారంగం విద్యార్థులు కాసోజు వంశీ, రావుల్కర్ శివసాయి, కొత్తపల్లి లోకేష్,వడ్లాల శివదీక్షిత్, బైరి తేజస్వీ, వరకోటి సాయిచరణ్, తండ తరుణ్ కుమార్, పోగుల సిద్ధార్థ, సిలువేరు అభినవ్, మేడిగ సిద్ధార్థ సాయి పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించాలి

## విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ఆత్మకూర్ (వనపర్తి ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను చిన్నచూపు చూస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల తీరు మారాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో ఆయన సొంత ఖర్చులతో 10వ తరగతి విద్యార్థులకు తయారుచేసిన డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా మండలంలోని 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 450 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎదగాలని అందుకోసమే తన సొంత ఖర్చులతో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు 2డి 3డి యానిమేషన్



సిస్టం తయారు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పంపిణీ చేసే పుస్తకాల్లో ఆయా సబ్జెక్టులకు సంబంధించిన క్యూఆర్ కోడ్లు ఉంటాయని వాటిని సెల్ఫోన్ లో లింకు చేసి ఆ సబ్జెక్టులోని విషయాన్ని గ్రహించి పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. నియోజకవర్గంలో తనకు విద్య కోసం 10 కోట్లు కేటాయిస్తుందని అందులో 30% నిధులను విద్యకే ఖర్చు చేస్తానని అన్నారు. ఈ డిజిటల్ మెటీరియల్ కోసం 25 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. వనపర్తి గద్వాల కంటే మనమేమి తక్కువ కాదని విద్యార్థులు నిరూపించాలని కోరారు. అనంతరం టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి హైదరాబాదులో కంటే తన నియోజకవర్గంలోనే సమయానికి గడిపేందుకు ఇష్టపడతారని తెలిపారు. తన సొంత ఖర్చులతో ఈ డిజిటల్ మెటీరియల్ తయారుచేసి విద్యార్థుల ఖండించడం ఇదివరకు ఏ ఎమ్మెల్యే చేయలేదని అన్నారు. పుస్తకాల్లోని క్యూఆర్ కోడ్ ను డిజిటల్ స్క్రీన్ పై విద్యార్థులకు అర్థమయ్యేటట్లు విద్యార్థులు బోధించాలని సూచించారు. ఎమ్మెల్యే చేసిన కృషిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజు మొగిలి గంగాధర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి బాలకృష్ణ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు తులసీ రాజు యాదవ్ పరమేశు రహమతుల్లా తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్నకొండ జడ్పీ హెచ్ ఎస్ లో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలు



చొప్పదండి, (జనం రిపోర్టర్ ):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ లో జాతి పిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సమావేశానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కానిగంటి రాజమౌళి అధ్యక్షతన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ గురించి భారత దేశ స్వాతంత్ర సంగ్రామం లో గాంధీ చేసిన పోరాటం గూర్చి ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనియాడారు. ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రాజమౌళి మాట్లాడుతూ భారతదేశానికి అహింసా మార్గంలో స్వాతంత్ర్యం తెచ్చిన మొనగాడు మహాత్మా గాంధీ అని , సత్యం, అహింస అనేటివి అనేది గాంధీ యొక్క ప్రధాన ఆయుధాలు. భారతదేశం సాధన కోసం పోరాడడానికి ముందు దక్షిణాఫ్రికాలో తెల్లవారి చేత రైలు నుండి గెంటి వేయబడి నల్ల జాతీయునిగా, నల్లవారినందరిని సమకూర్చి దక్షిణాఫ్రికాలో పోరాటం చేసిన యోధుడు, ఆస్ఫూర్తిని భారత దేశంలో స్వాతంత్రం వచ్చేవరకు ఉప్పు సత్యాగ్రహం ,దండి మార్చి మొదలగు కార్యక్రమాలు ద్వారా చేసి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించడంలో కొనియాడదగిన మొదటి వ్యక్తి అని, అతని అడుగుజాడలలో విద్యార్థులు నడిచి దేశానికి మంచి పేరు తేవాలని తెలిపారు, ధన, మాన, ప్రాణ భంగ మందు మాత్రమే అబద్ధాలు ఆడవచ్చు కానీ మిగతా సమయంలో అబద్ధాలు ఆడకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్, హరిత, వెంకటేశ్వరరావు , శ్రీకాంత్, ఉమాదేవి, అనిత, లక్ష్మి, కిషన్, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో గురువారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుంటూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటికొండ వెంకట శివరామకృష్ణ, గుంటూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లింగమలు పద్మజ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి బాపనపల్లి లక్ష్మీ ప్రభాకర్ ప్రసాద్ రావు ,పరిరక్షణ సమితి పట్టణ కార్యదర్శి కొమ్మూరి భీమేశ్వరరావు, కోశాధికారి తాటికొండ ఉమామహేశ్వరరావు, బవిరిశెట్టి వెంకటేశ్వర్లు అవార్ వెంకటేశ్వర్లు, తుమ్మలపెంట మధుకర్, జి ఎం ఎస్ గుప్త, పొన్నూరు మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు పొట్టి రామకృష్ణారావు, పారేపల్లి రమేష్, పొన్నూరు మండల అధ్యక్షులు బొలిశెట్టి రోశయ్య గుప్త ,కార్యదర్శి గుడివాడ పద్మ శేఖర్, కోశాధికారి ఆలపాటి సాంబశివరావు, పొన్నూరు పట్టణ ఆర్యవైశ్యులు లింగమలు మోహన్, తుమ్మలపెంట భావనారాయణ, తాటికొండ శివ నాగేంద్ర, పట్టణ ఆర్యవైశ్య లు పట్టణ ఆర్యవైశ్యలు పాల్గొని నివాళులర్పించి భారతదేశానికి మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు.

# ఎన్నికల కోడ్ అమల్లోకిరఘునాథ్ రెడ్డి



- బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ): బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల వారికి తెలియజేయునది- తేది 29-01-2025 న వెలువడిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి పట్టభద్రుల ఎన్నికల కోడ్ ఈ రోజు నుండి అమల్లోకి వచ్చినందున. అన్ని రాజకీయ పార్టీల వారు ప్రధాన రోడ్ల నందు అంతర్గత రోడ్ల నందు ఉన్న ఫ్లెక్సీలు, జెండాలు తక్షణమే తొలగించుకోవలసినదిగా తెలియజేయడమైనది,అట్లు తొలగించని ఎడల పురపాలక సంఘం వారి ద్వారా తొలగించబడినని తెలియజేయడమైనది.

# బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో



(జనం రిపోర్టర్ ):ఈరోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. తెల్లవారుజామున పటేల్ నగర్ వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టిని తనిఖీ చేశారు.వార్డుల నందు పారిశుద్ధ్యం విషయంలో తీసుకోవలసిన చర్యల గురించి కార్మికులకు కొన్ని సూచనలు చేశారు.జి.బి.సి రోడ్డు లోని కుమ్మరిపాలెం వద్ద గల లీకును పరిశీలించి వెంటనే లీకును బాగు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.అనంతరం సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించి రుచి మరియు ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించాలని క్యాంటీన్ సిబ్బందికి సూచించారు. వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్.కరుణ,పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికల కోడ్ అమలు: కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):కేంద్ర ఎన్నికల సంఘం కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గమునకు సంబంధించి ఎన్నికలు నిర్వహించటానికి ఎన్నికల షెడ్యూల్ ను 29పత్రిక ప్రకటన ద్వారా విడుదల చేశారని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు గురువారం మీడియాకు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారము జిల్లాలో గురువారం నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి మార్చి 8 వరకు అమల్లో ఉంటుందన్నారు.ఈ నేపథ్యంలో పొన్నూరు పురపాలక సంఘ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రామ/వార్డ్ సచివాలయ ఉద్యోగులు, ప్రైవేటు సంస్థల అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించవలసినదిగా తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన యెడల ఎన్నికల సంఘము వారి ఆదేశముల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

# రామగుండం కార్పొరేషన్

## అధ్యక్షుడిని పరామర్శించిన, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 30.గురువారం కోట రవి తండ్రి అకాల మరణం తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు , అనంతరం కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు 36వ. డివిజన్ కార్పొరేటర్ బొంతల రాజేష్ చాలా రోజులు అనారోగ్యంతో కోలుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా, సాయంత్రం తన నివాసంలో పరామర్శించిన, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి పట్టణంలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి :పరిగి (జనం రిపోర్టర్ ): పరిగి పట్టణ ప్రాంతంలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు. కల్తీ అల్లం సమాచారం అందిన పోలీస్ అధికారులు కల్తీ కాదు అని అనుమానంతో నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల అనుసరం ఈ రోజు జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై. ప్రశాంత్ వర్ధన్ మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు పరిగి పట్టణంలోని విఘ్నేశ్వర ట్రేడర్స్ పైన దాడులు నిర్వహించి 80 కేజీ ల అల్లం వెల్లులి పేస్ట్ పట్టుకొని సిజ్ చేసి, పరిగి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా కల్తీ ఆహారపదార్థాలు అమ్మిన తయారు చేసిన వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## -పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.



జూలపల్లి, (జనం రిపోర్టర్ ): జూలపల్లి మండల కేంద్రానికి చెందిన గంగిపెల్లి ఎల్లయ్య, అనారోగ్య కారణాల చేత ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికీ అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జూలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పొలగాని సతీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెండ మల్లేశం, మేర శ్రీను, కోడూరి మహేష్, వంగపల్లి వెంకటరమణ, మహమ్మద్ అంకూస్, గంగిపెల్లి నారాయణ, గంగిపెల్లి శ్రీనివాస్, గంగిపల్లి శంకరయ్య గంగిపల్లి సంపత్, అబ్బుమియా, అలువాల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎం జిల్లా అధ్యక్షునిగా చక్రి



పెదకాకాని(జనం రిపోర్టర్ ):ఏఐఎం జిల్లా అధ్యక్షునిగా పెదకాకానికి చెందిన చక్రి బండ్లమూడి నియమితులయ్యారు. ఈ సందర్భంగా చక్రి మాట్లాడుతూ అంబేద్కర్ ఇండియా మిషన్ సంస్థ ఆశయాల సాధనకు తోడ్పాటును అందిస్తామని తెలిపారు. కన్వీనర్ గా పుల్లగూర బిక్షాలు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ గా కానుపర్తి బాలు, ప్రకాశం( ఒంగోలు)జిల్లా అధ్యక్షునిగా కె ఏ.రాజు, కన్వీనర్ గా పులి అంకయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షునిగా పాసిన్ శ్యాం, కన్వీనర్ గా జెర్రిపోతుల సురేష్ బాబులను నియమితులయ్యారు.

## రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ





చీరాల జనవరి 30 (జనం రిపోర్టర్ ) చీరాల ఎల్ ఐ సి బ్రాంచి ఆవరణలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగుల సంఘం, 2025 క్యాలెండరును బ్రాంచి మేనేజర్ బి రమేష్ బాబు చేతుల మీద ఆవిష్కరించబడింది. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ మాట్లాడుతూ తమ బ్రాంచి నందు పని చేస్తున్న ఉద్యోగి రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా ఎన్నిక కావడం ఈ క్యాలెండరు ఆవిష్కరించం చాలా ఆనందం గా ఉంది అన్నారు. అలానే ఎల్ ఐ సి ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా జాయింట్ సెక్రటరీ ఆర్ వి ఎస్ రామి రెడ్డి బ్రాంచి సెక్రటరీ టీ విజయ కుమార్ మాట్లాడుతూ తమ సహ చర మిత్రుడుకి ఈ పదివి రావటం చాలా ఆనందంగా ఉంది అని భవిష్యత్ లో మరిన్ని పదవులు అలంకరించాలని కోరుకుంటూన్నాం అన్నారు. ఈ సందర్భం గా రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా ఎన్నికైన భూపతి నాగేశ్వరావు మాట్లాడుతూ తాను ఎన్నిక కావటాకిని ఎల్ ఐ సి ఎంప్లాయిస్ యూనియన్ లో పని చేసిన అనుభవం చాలా ఉపయోగపడినదని భవిష్యత్తులో దివ్యాంగ ఉద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మిత్రులందరికీ పేరు పేరునా ధన్యవాదములు తెలియచేసినారు.



## రాజధానికి నిధులు అప్పుగా కాదు గ్రాంట్ గా కావాలి



పెదకాకాని (జనం రిపోర్టర్ ):తక్షణమే కేంద్ర సంస్థ కార్యాలయాలు రాజధానిలో మొదలుపెట్టాలిలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశవాద రాజకీయాలు మానుకోవాలి అమరావతిని శాశ్వత రాజధానిగా కొనసాగించాలి రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం కాలం పైన గడుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధాని లేకపోవడం శోచనీయమని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజీ అన్నారు. రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి జాతా కార్యక్రమంలో భాగంగా గురువారం పెదకాకానిలో నేతాజీ మాట్లాడుతూ రాజధానికి నిధులు అప్పుగా కాకుండా కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ గా ఇవ్వాలన్నారు. రాజధానికి నిర్మాణానికి 85 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది అని అంచనా వేసిన కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్న 1500 కోట్ల రూపాయలు మాత్రమే ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తుంది అన్నారు. రాజధానిలో 33 కేంద్ర ప్రభుత్వ సంస్థలు వస్తాయి అని చెప్పిన నేటికీ ఒక్క సంస్థ కూడా శంకుస్థాపన జరగకపోవడం మసి పూసి మారేడు కాయ చందంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల అవకాశవాద రాజకీయాల్ని ప్రదర్శిస్తున్నాయని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వం తిరిగి మూడోసారి అధికారంలోకి రావడం వల్ల దేశ ప్రజలకి ఒరిగిందేమీ లేదని ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విడుస్తున్నారని ధ్వజమెత్తారు. మొదటినుంచి సిపిఎం పార్టీ అమరావతినే శాశ్వత రాజధానిగా అనేదానికి కట్టుబడి ఉంది అని గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి చెంబుడు నీళ్లు గుప్పెడు మట్టి ఇస్తే సరిపోతుంది అనే చందంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రపంచ బ్యాంక్ నిధులతో రాజధాని నిర్మాణం చేపడితే అది ఎప్పటికీ పూర్తవుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి నెలకొంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధాని నిర్మాణం కోసం సిపిఎం పార్టీ నడుం బిగించిందని ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో నెల్లూరులో జరిగే రాష్ట్ర 27వ మహాసభలు రాజధానికి చట్టబద్ధత నిర్మాణం కేంద్ర ప్రభుత్వ గ్రాంటు విభజన హామీలు అమలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ పలు అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాశం రామారావు, ఎం.రవి, ఈమని అప్పారావు, మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ ఉల్లంఘుల శివయ్య పార్టీ నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఉన్నతికి

## సహాయ సహకారాలు అందిస్తాం పోతారం సతీష్ ముదిరాజ్

### విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని పోతారం సతీష్ ముదిరాజ్ అన్నారు



జిన్నారం (జనం రిపోర్టర్ ):జిన్నారం మండలం వావిలాల మున్సిపల్ లోని ఉన్నత పాఠశాల విద్యార్థులు కోసం 90,000 రూపాయలు విలువ గల జేబీఎల్ సౌండ్ సిస్టం వాటర్ తాగడానికి డిస్పెన్సరీ 2 వాటర్ ఫిల్టర్ ను అందించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తామని విద్యార్థులకు తెలిపారు మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలో నడవాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడానికి తమ సహకారం అందిస్తామని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు విద్యను అభ్యసించే విధంగా చర్యలు



తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు తమ సహాయ సహకారాలు పాఠశాలకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పోతారం సతీష్ ముదిరాజును సన్మానించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయకుమార్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలకు అరుదైన గౌరవం, జాతీయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం....

### ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి... సమత ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్...



రామగుండం:(జనం రిపోర్టర్ ): రామగుండం :జనవరి 30. సమతా ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవను గుర్తించి ఇటీవల భారతీయ దళిత సాహిత్య అకాడమీ న్యూ ఢిల్లీ వారు భగవాన్ బుద్ధ జాతీయ అవార్డును ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్ కు, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డును వారి సతీమణి దుర్గం ప్రమీలకు , మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును దుర్గం విశ్వనాద్ కు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును ముడిమడుగుల సురేష్ కు అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం సమతా సైనిక్ దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో... అవార్డు గ్రహీతలకు అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గం నగేష్ మాట్లాడుతూ..



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సుమత ఫౌండేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. సమత ఫౌండేషన్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు విద్యా వైద్యం, ఉపాధి మొదలైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సమతా సైనిక దళ్ ద్వారా పేదలకు రాజ్యాంగం కల్పించిన కనీస మౌలిక సదుపాయాలైన కూడు, గుడ్డ, విద్య, వైద్యం, ఉపాధి మొదలైన సేవలు అందేలా పోరాడుతున్నామని తెలిపారు. తమ సమతా ఫౌండేషన్ ద్వారా కరోనా విపత్కర సమయంలో నిరాశ్రయులైన వారికి ఎంతోమందికి సేవలు అందించామని అన్నారు. ప్రకృతిలో మానవ జన్మ గొప్ప వరమని ఏ జంతువుకు లేని విచక్షణ జ్ఞానం మనుషులకు ఉందని, మనమంతా కుల, మత వర్గ భేదం లేకుండా భగవాన్ బుద్ధుడు చూపిన మార్గంలో జీవించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవ భావం కలిగి ఉండి, ఆపదలో ఉన్న వారికి ఎంతో కొంత సహాయం అందించాలని సూచించారు. తమ సేవలను గుర్తించి జాతీయ అవార్డులు ప్రధానం చేసిన, భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు సుమనాక్షర్, రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మనులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత చక్కటి ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి తమను సత్కరించిన సమత ఫౌండేషన్ సభ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు. తమ సేవలకు అవార్డులు పొందడం చాలా ఆనందంగా ఉందని, సమాజ సేవ చేయడంలో మరింత బాధ్యత పెరిగిందన్నారు. తమ శక్తివంచన మేరకు సామాజిక సేవలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ సభ్యులు మాదరవేణి మధు, చిదురు వసంతరావు, జుమ్మిడి అశోక్, చీమల ఆనంద్, చింతల శ్రీనివాస్, చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి శాంతి కుమార్, దుర్గం వెంకట నరసయ్య, దుర్గం చిన్నక్క, రామగుండం కార్పొరేషన్ నేతకాని సంఘం నాయకులు కుమ్మరి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత, అన్నపూర్ణ కాలనీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలి. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి, (జనం రిపోర్టర్ ):జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులయ్యింది. వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి, ఇప్పటికీ సక్రమంగా అమలు చేయలేక ఆపసోపాలు పడుతోందని కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్నా నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించింది. కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్స్‌ని, కోట్ల ప్రజాధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్ధాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వంలో 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కరోనా లాక్ డౌన్, నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని రూ. 28,275 కోట్ల రుణమాఫీ చేశామన్నారు. అబద్దపు హామీలను నమ్మినా ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమది గాంధేయవాద పద్ధతని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి ఆ మహాత్ముడు బుద్ధిని ప్రసాదించాలని కోరుతూన్నని, అందుకే విగ్రహాలకు వినతి పత్రాలు ఇస్తున్నామన్నారు. దీంతో అయినా కాంగ్రెస్ నాయకులకు, ఆ పార్టీకి కళ్ళు తెరుచుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## మహాత్మ గాంధీ కి నివాళులు అర్పించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు



వరంగల్ (జనం రిపోర్టర్ ): జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్తు భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించిన మహాత్ముడు ప్రపంచానికి సత్యం అహింస దారి చూపిన జాతిపిత గాంధీ మహాత్ముడు. గాంధీ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా చేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్ముడు కాంగ్రెస్ పార్టీకి చెందినందుకు మాకు ఎంతో గర్వకారణం అహింసా మార్గంలో ప్రపంచాన్ని కదిలించవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్ మాజీ వార్డ్ మెంబర్లు గాజుల రమేష్, పేరం బాబురావు పట్టణ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సాంబయ్య, ఇస్లావత్ పద్మాబాయి, ఆడెపు రమాదేవి పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్ , నాడెం నాగేశ్వర్, పట్టణ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్ , 1వ డివిజన్ ఇన్చార్జ్ లకార్స్ రమేష్ ,16వ వార్డు ఇంచార్జ్ బాణాల శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షుడు పెద్దపెల్లి శ్రీనివాస్, పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయి పటేల్, బైరి కృష్ణ కొల్లూరి రాజు నాగెల్లి సారంగం, ధోని చేరాలు కొప్పు గాంధీ, వరంగంటి విక్రమ్ సాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


## రాజధానికి నిధులు అప్పుగా కాదు గ్రాంట్ గా కావాలి



పెదకాకాని (జనం రిపోర్టర్ ):తక్షణమే కేంద్ర సంస్థ కార్యాలయాలు రాజధానిలో మొదలుపెట్టాలిలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశవాద రాజకీయాలు మానుకోవాలి అమరావతిని శాశ్వత రాజధానిగా కొనసాగించాలి రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం కాలం పైన గడుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధాని లేకపోవడం శోచనీయమని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజీ అన్నారు. రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి జాతా కార్యక్రమంలో భాగంగా గురువారం పెదకాకానిలో నేతాజీ మాట్లాడుతూ రాజధానికి నిధులు అప్పుగా కాకుండా కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ గా ఇవ్వాలన్నారు. రాజధానికి నిర్మాణానికి 85 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది అని అంచనా వేసిన కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్న 1500 కోట్ల రూపాయలు మాత్రమే ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తుంది అన్నారు. రాజధానిలో 33 కేంద్ర ప్రభుత్వ సంస్థలు వస్తాయి అని చెప్పిన నేటికీ ఒక్క సంస్థ కూడా శంకుస్థాపన జరగకపోవడం మసి పూసి మారేడు కాయ చందంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల అవకాశవాద రాజకీయాల్ని ప్రదర్శిస్తున్నాయని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వం తిరిగి మూడోసారి అధికారంలోకి రావడం వల్ల దేశ ప్రజలకి ఒరిగిందేమీ లేదని ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విడుస్తున్నారని ధ్వజమెత్తారు. మొదటినుంచి సిపిఎం పార్టీ అమరావతినే శాశ్వత రాజధానిగా అనేదానికి కట్టుబడి ఉంది అని గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి చెంబుడు నీళ్లు గుప్పెడు మట్టి ఇస్తే సరిపోతుంది అనే చందంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రపంచ బ్యాంక్ నిధులతో రాజధాని నిర్మాణం చేపడితే అది ఎప్పటికీ పూర్తవుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి నెలకొంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధాని నిర్మాణం కోసం సిపిఎం పార్టీ నడుం బిగించిందని ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో నెల్లూరులో జరిగే రాష్ట్ర 27వ మహాసభలు రాజధానికి చట్టబద్ధత నిర్మాణం కేంద్ర ప్రభుత్వ గ్రాంటు విభజన హామీలు అమలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ పలు అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాశం రామారావు, ఎం.రవి, ఈమని అప్పారావు, మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ ఉల్లంఘుల శివయ్య పార్టీ నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.


## డ్రైవర్లు అందరూ కచ్చితంగా యూనిఫాం ధరించాలి: చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం



రంగారెడ్డి జిల్లా జనం ప్రతినిధి(జనం రిపోర్టర్ ):డ్రైవర్లు అందరూ కచ్చితంగా యూనిఫామ్ ధరించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం శంకర్‌పల్లి మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు, క్లీనర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలను అతివేగంతో నడపకుండా రోడ్డుపై నిర్దేశించిన వేగంతో మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు అత్యవసరంగా ఉదయం పూట ప్రయాణం చేయాల్సి వస్తే మంచు పడుతున్నప్పుడు అతివేగంగా వెళ్లరాదు. వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై పార్కు చేయరాదు. ఒకవేళ మీ వాహనం బ్రేక్ డౌన్ అయినట్లయితే వెనుక వైపున రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్ ఉంచాలి. బండి లైట్లు సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా చూసుకోవాలి. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే మనము స్టాప్ అండ్ గో అనే పద్ధతిని పాటించాలి. తగ్గించి వాహనాలను నడపాలి. యూటర్న్ చేసేటప్పుడు అవతలి రోడ్డు మీద వస్తున్న వాహనాలను గమనించి ఎలాంటి వాహనాలు రానప్పుడు మాత్రమే యూటర్న్ చేయాలి. కార్యక్రమంలో కంపెనీ ఇన్చార్జి సంజీవ్, చందర్ నాయక్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## దేశానికి వెలుగులే కాదు... స్థానికంగా కులవృత్తులకు ఉపాధి కల్పించాలి...

### విద్య వైద్య ఉద్యోగ అవకాశాలు స్థానికులకే కల్పించాలి.... బిఎస్ సిపి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్....



రామగుండం:( జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 30. రామగుండం నియోజకవర్గంలో 50 ఏళ్ల కిందట బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మించారని, ఇప్పటివరకు భూములు కోల్పోయిన అన్నదాతలను ఆదుకున్న పాపాన పోలేదని, భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో ఎన్టిపిసి యాజమాన్యం, ప్రభుత్వాలు విఫలమయ్యాయని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు. బుధవారం గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్టిపిసి ఫేస్ 2 నిర్మాణానికి మంగళవారం పర్యావరణ కాలుష్య బోర్డ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ, పూర్తి పోలీసు పహారా నిర్బంధంలో కొనసాగిందని ప్రజల అభిప్రాయాలు లేకుండా నిర్వహించే సభ.. ప్రజాభిప్రాయ సేకరణ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఏళ్ల కిందట నిర్మించిన పవర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి ఎంతవరకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు, సమస్యల పరిష్కారం కాలేదని తిరిగి మళ్లీ ప్రాజెక్టు విస్తరణ పేరుతో ఈ ప్రాంతంలో పోలీసు పహారా మధ్య అధికారులు పాలకవర్గం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క ఈ ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. గాలి, నీరు, కాలుష్యం కోరల్లో విషపు వృక్షము కింద ప్రజలు తీవ్ర భయాందోలనలతో బతుకీడుస్తున్నారు. యువత ఉద్యోగాలు లేక అల్లాడుతున్నారు. కనీసం కాంట్రాక్టు ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. పర్యావరణవేత్తలు వైద్యులు ఈ ప్రాంతంలో ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా దేశానికి వెలుగులు నింపేందుకు ఈ ప్రాంత ప్రజలు విద్యుత్ నిర్మాణానికి అనుకూలంగా ఉన్న వారి కనీస సౌకర్యాలు మౌలిక వసతుల కల్పనలో యాజమాన్యం, పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు లేకుండా పోలీసులతో అభిప్రాయ సేకరణ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వేలాది ఎకరాలు కోల్పోయి వ్యవసాయ ఆధారిత భూములు కోల్పోయి రైతులు ఇబ్బందులు, నీటి కాలువలు, చెరువులు కుంటలు, ఈత, తాటివనం విద్యుత్ ప్రాజెక్టుకు దగ్ధం అయి ,చేపలు పట్టే మత్స కారులు, ముదిరాజుల జీవన విధానం, గౌడ్ అన్నలు, రజకులు పూర్తిగా ఉపాధి లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, కులవృత్తులను ఎన్టిపిసి యాజమాన్యం ప్రోత్సహించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రజలతో మమైకమై ప్రజాభిప్రాయం సేకరణ తిరిగి చేపట్టాలని అధికారులను కోరారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగని కలిసిన బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి కందుల సంధ్యారాణి.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనం రిపోర్టర్ గురువారం బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి, రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక



అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా, కందుల సంధ్యారాణి హైదరాబాదులో వారి నివాసం నందు కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో భారతీయ జనతా పార్టీ ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ పిడుగు.కృష్ణ ముదిరాజ్, బిజెపి నాయకులు కందుల పోషం, తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.

## నర్సంపేట పోస్ట్ ఆఫీస్ లో ప్రమాద బీమా చెక్కు పంపిణీ కార్యక్రమం:

### బిప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి సుచెందర్ ఐపి నర్సంపేట సబ్ డివిజన్



వరంగల్ ((జనం రిపోర్టర్ ): నర్సంపేట పోస్ట్ ఆఫీస్ లో సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ అధ్యక్షతన వివిధ రకాల పోస్టల్ ప్రమాద బీమాలకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చెన్నారావుపేట మండలానికి చెందిన నలమాస వెంకటేశ్వర్లు 520/- లతో 10 లక్షల పోస్టల్ ప్రమాద బీమా ను తీసుకోవడం జరిగింది.ప్రమాదవశాత్తు ఇటీవల జరిగిన ఒక యాక్సిడెంట్లో వెంకటేశ్వర్లు గాయాలపాలై 90% పక్షవాతానికి గురికావడం వలన అతనికి 9 లక్షల ప్రమాద బీమా ను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఐపి సుచెంధర్ మరియు ఐ పి పి బి మేనేజర్ సంపత్ గారు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో ఐపీపీబి బ్యాంక్ ద్వారా వివిధ రకాల ప్రమాద బీమాలు (10లక్షలు,15 లక్షలు) ఉన్నాయని,పోస్టల్ ప్రమాద బీమా లను సద్వినియోగం చేసుకోవడం వలన అనుకోని ప్రమాదాలు ఏమైనా జరిగినపుడు కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉపయోగపడుతుందని,తక్కువ ప్రీమియం తో ఎక్కువ బెనిఫిట్ ఉంది అని తెలపడం జరిగింది.10 లక్షల బీమా ప్రీమియం 520/- మరియు 15 లక్షల ప్రీమియం 799/- వివిధ రకాల కంపెనీ లు తక్కువ ప్రీమియం తో ప్రమాద బీమా ని అందిస్తున్నాయి అని, ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.ప్రమాద బీమా కి సంబందించిన వివరాల కోసం దగ్గరలోని పోస్ట్ ఆఫీసును సందర్శించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ పోస్ట్ మాస్టర్ సురేష్ , స్టాఫ్ సునీత ,దివ్య ,పోస్టల్ అసిస్టెంట్స్ రాజన్ , కోటేశ్వర్ , లు వీరభద్రయ్య ,అశోక్ మరియు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ లకు, హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి......

### -పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 30. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి, కమీషనరేట్ అర్మ్డ్ విభాగం లో పనిచేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ లు నుండి, హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన సందర్బంగా అట్టి అధికారులకు, రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి, విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన



బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ, ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏ సి పి సుందర్ రావు, ఆర్ ఐ వామన మూర్తి, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం ఎంపీడీవో అంతక్రియలలో పాల్గొన్న తాసిల్దార్ తూమూ రవీందర్ పటేల్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 30. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ప్రజా పరిషత్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్, బుధవారం గుండె నొప్పితో మరణించడంతో అతని సొంత గ్రామమైనటువంటి సిర్పూర్ కాగజ్ నగర్ లో గురువారం దహన సంస్కారాలు చేయగా, ఎంపీడీవో కు చాలా దగ్గరి ఆత్మీయుడు, సన్నిహితుడు అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ గురువారం దాహన సంస్కారాల్లో పాల్గొనడం జరిగింది. అలాగే వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తాసిల్దార్, తూమూ రవీందర్ పటేల్, అంతర్గాం మండల ప్రజా పరిషత్ సూపర్డెంట్ కర్ణాకర్, రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, ఏపీఎం రమేష్, పెద్దపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు, ఆసిఫాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు, అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నందిగామలో వైఎస్సార్సీపీకి భారీ షాక్ కౌన్సిలర్ వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

### పార్టీ కండువా వేసి ఆహ్వానించిన తంగిరాల
### అభివృద్ధి కోసం కలిసి వచ్చేవారికి స్నేహహస్తం అందిస్తున్నాం
### ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్ )::ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. నందిగామలో ఆ పార్టీ భారీ షాక్ తగిలింది. నందిగామ పట్టణ తెలుగుదేశం పార్టీ నేతల నేతృత్వంలో నందిగామ మున్సిపాలిటీ కి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ టీడీపీలో చేరారు. గురువారం నందిగామ పట్టణం కాకానీ



నగర్ కార్యాలయంలో ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో తెదేపాలో చేరారు. కార్యాలయంలో వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికల్లో ఓటమి నుంచి వైఎస్సార్సీపీ గుణపాఠం నేర్చుకోలేదని, ప్రజా ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారని తంగిరాల సౌమ్య ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు.

## బాపుజీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయం : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,(జనం రిపోర్టర్ )::అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలో పయనించి రాష్ట్రం తద్వారా దేశాభివృద్ధిలో భాగస్వాములమవుదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతకు బాపూజీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.(డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## నేటితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు, 420 హామీలు ఇచ్చి తుంగలో తొక్కిన వైనం...

### గాంధీ విగ్రహానికి వినతి-పత్రం...
### రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి.చందర్...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 30.గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని , బీ.ఆర్.ఎస్. పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.. "కేటీఆర్ ఆదేశాల మేరకు బీ.ఆర్.ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి.చందర్ ఆధ్వర్యంలో..గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గల జాతి పితామహుడు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించి, కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు 420 రోజులు గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని, ఇచ్చిన 420 హామీలు తుంగలో తొక్కినందుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి హామీలిచ్చి ఏ యొక్క హామీ కూడా సంపూర్ణంగా నిర్వహించకపోగా, ఇచ్చిన హామీలన్నీ ప్రజలందరకి సంపూర్ణంగా ఇవ్వాలని,కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావాలని జాతి పితామహుడు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి-పత్రం ఇవ్వడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నందిగామ లో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం.



ఎన్టీఆర్ జిల్లా నందిగామ,(జనం రిపోర్టర్ ): జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జీ ఆశయాలకు అనుగుణంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. గతం లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం, స్థానిక స్వపరిపాలన లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చామని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పాలన ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపిన మహోన్నతుడు.. జాతిపిత

### ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్ ): అహింస అనే అయుధంతో సూర్యుడస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భరతమాతకు దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మా గాంధీ అని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బాపుజీ వర్ధంతిని పురస్కరించుకొని కాకానీ నగర్ కార్యాలయంలో పట్టణ పార్టీ, కూటమి నేతలతో కలసి జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి నవాళులు అర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో ముందు వరుసలో నిలిచిన జాతిపిత.. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, కులమత బేధాలను పంటాపంచలు చేశారన్నారు. సత్యాగ్రహం, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని నిరూపించిన సహనశీలి అని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీ జీవితాన్ని విడదీసి చూడలేమన్నారు.

## కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి.....

### మార్చి చివరి నాటికి పూర్తి స్థాయిలో ఆస్తిపన్ను వసూలు చేయాలి....
### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 30.రామగుండం కార్పొరేషన్ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై,స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ, వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్ను రాబోయే 2 నెలల కాలంలో మార్చి చివరి నాటికి, వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని , రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్పొరేషన్లు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ శాంతి నగర్ లోని సెంటర్ డ్రై రీసెర్చ్ సెంటర్, మేడిపల్లి డంప్ యార్డ్ ను పరిశీలించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రామలింగు, ఎస్ఈ శివానందం, ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## శంకర్‌పల్లి లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో మహాత్మ గాంధీ వర్ధంతి



రంగారెడ్డి జిల్లా జనం ప్రతినిధి (జనం రిపోర్టర్ ):మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలోని లిటిల్ స్టార్ హై స్కూల్ లో కరెస్పాండెంట్ సంజిత్ కుమార్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీని బాపు అని ముద్దుగా పిలుచుకుంటారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 'జాతి పితామహుడు' అని సంబోధించబడిన గాంధీజీ అహింసా సత్య సూత్రాలను అనుసరించారు. భారతదేశ స్వేచ్ఛ కోసం ప్రతి ఒక్కరూ ఈ సూత్రాలను అనుసరించాలని కోరారు. గాంధీజీ, అహింసపై తన అచంచల విశ్వాసంతో, భారతదేశాన్ని వలస పాలన నుండి విముక్తి చేయడానికి తన జీవితమంతా అంకితం చేశారు. అతని స్థిరమైన ప్రయత్నాలు, బలం, తెలివి మరియు అభిరుచి ఆగస్టు 15, 1947న దేశంలో స్వాతంత్ర్యం పొందింది. జనవరి 30న నాథూరామ్ గాడ్సేచే 78 ఏళ్ల వయసులో న్యూఢిల్లీలోని బిర్లా హౌస్ కాంపౌండ్‌లో కాల్చి చంపబడి తుది శ్వాస విడిచాడని మహాత్మ గాంధీ జీవిత విశేషాలు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ ను అప్పగించిన ఎస్.ఐ అనూష



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం నివాసుడైన ఎలగుర్తి రాకేష్ తన రెడ్‌మీ నోట్ 9, రూ:12 వేల విలువ గల మొబైల్ ఫోన్ ను 2022 లో పోగొట్టుకున్నాడు.ఈ విషయం పై జూన్ 2024 లో చొప్పదండి పోలీసు వారికి పిర్యాదు చేయగా సిఈఐఆర్ టెక్నాలజీ ద్వార మొబైల్ ని కనిపెట్టి గురువారం రోజు ఎలగుర్తి రాకేష్ కి ఎస్.ఐ గొల్లపల్లి అనూష అప్పగించారు.




## బొమ్మలాటపల్లి మిట్ట వద్ద ద్విచక్ర వాహనం బస్సు ఢీ

నార్పల,(జనం రిపోర్టర్ ):కొని అగ్రహారం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి.. ఆ వ్యక్తి తలపై బస్సు వెళ్లడంతో తల నుజ్జు అయినది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది బుక్కరాయసముద్రం మండలం బొమ్మలాటపల్లి వద్ద బస్సు ఢీకొని ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి మృతుడు అగ్రహారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ మూర్తి (50)గా గుర్తింపు చెన్నాంపల్లి క్రాస్ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ లో హెల్పర్ గా విధులు

## జనవరి 31న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ.....
## ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్ నరేందర్...

రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 30. పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, పెద్దపెల్లి పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జనవరి 31న. ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబిషన్ చట్టం ప్రకారం సీజ్ చేసిన తొమ్మిది ద్విచక్ర వాహనాలను జనవరి 31న. వేలం వేస్తున్నామని, ఈ వేలంలో పాల్గొనాలనుకునే ఆసక్తి గల వారు జనవరి 31న. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ధరావత్ డబ్బున్న చెల్లించి రసీదు తీసుకోవాలని, ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం కార్యక్రమం ఉంటుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించవచ్చని ఎన్.నరేందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా



: జనం రిపోర్టర్ – బాపట్ల జిల్లా :- విజయవాడ రాజభవన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు .

## సలీం మృతి మిస్టరీ పై విచారణ జరిపించండి పెద్దాపురం డిఎస్పీకి వినతి పత్రం అందించిన కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు



పెద్దాపురం, (జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా జర్నలిస్ట్ షేక్ సలీం మృతి మిస్టరీ పై పోలీసులు లోతుగా విచారణ చేసి తగిన న్యాయం చేయాలని కోరుతూ సలీం కుటుంబ సభ్యులు జర్నలిస్టు సంఘ నేతలు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజుకు ఫిర్యాదు చేశారు. జనవరి 9వ తేదీన సామర్లకోట భీమేశ్వర స్వామి బ్రిడ్జి కాలువలో పడిపోయిన సలీం మృతదేహం 29వ తేదీన పాత బొంబాయి చెరువు కాలువలో మృతదేహం లభ్యం కావడం, 20 రోజులు పాటు ఆ మృతదేహం కాలువలో ఉన్నప్పటికీ కుళ్ళిపోకపోవడం, కిలోమీటర్ మేర లాకులు దాటి మృతదేహం లభ్బింగ్ కావడం వంటి అంశాలతో పాటు సలీం కాలువలో దూకేసారని చెబుతున్న ప్రత్యక్ష సాక్షి ఓ మహిళ తోపాటు మరికొందరు సలీం మృతికి కారకులు కావడం ఆయన ఆస్తిని కాల్ చేయడం వంటి అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, ఆర్టికల్ 370 రోజులు పాటు సలీం మృతదేహం గాలించకుండా పోలీసులు తాత్సారం చేయడం వంటి అంశాలను డీఎస్పీ దృష్టికి కుటుంబ సభ్యులు జర్నలిస్టులు స్థానికులు తీసుకువచ్చారు కాబట్టి సలీం మృతిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు సలీం కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, ఈ కేసును క్రిమి

## స్పర్శ కుష్టు నివారణ పక్షోత్సవాలు



– బాపట్ల :-(జనం రిపోర్టర్ ):స్పర్శ కుష్టు నివారణ పక్షోత్సవాలు సందర్భంగా డిస్ట్రిక్ కలెక్టర్ మెజిస్ట్రేట్ జె.వెంకట్ మురళి చే వాల్ పోస్టర్స్ అండ్ పాంప్లెట్స్ ఆవిష్కరించడం జరిగినది తదుపరి కలెక్టర్ గారి సందేశం ఇవ్వడం జరిగినది. 30-1-2025 13-2-2025 ఈ కార్యక్రమం నందు డిస్టిక్ లెప్రసీ ఇంచార్జ్ డాక్టర్ మహమ్మద్ సాదిక్ , డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎం ప్రద్యుత్ కుమార్, డాక్టర్ బి వీరబ్రహ్మం ఫడీపీ నోడల్ ఆఫీసర్, మరియు డిస్టిక్ లెప్రసీస్ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## : డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి.

– ఆర్గనైజన్ మరియు హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా, ఐ పి ఎస్




వరంగల్ (జనం రిపోర్టర్) డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆర్గనైజన్ మరియు హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ తనీఖీకై ఈ రోజు ఉదయం పోలీస్ అతిధి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీకి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనీఖీలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం పనీతీరును, శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా అడిషినల్ డీజీపీ వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ అడిషినల్ డీజీపీ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితం వ్యహహరించాల్సి వుంటుందని, బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, స్టేషన్ అధికారులకు భరోసా కేంద్రం పనితీరు తెలిసే విధంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కేంద్రం కార్యాకలపాలను తెలుసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాల్లో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, స్టేఫ్టీ ట్రాఫిక్, యాంటీ ర్యాగింగ్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటీపై పోలీస్ జాగృతి కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనీఖీలు కోనసాగించాలని అడిషినల్ డీజీపీ తెలిపారు. అనంతరం కమినరేట్ కార్యాలయములోని డాగ్ స్కాడ్, ఆర్మూడ్ రిజర్వ్‌లోని ఆయుధగారంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ భవనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా,రవీందర్,రాజమహేంద్రనాయక్, ఏ.ఎస్పీలు చేతన్, మనాన్ భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## ప్రజలు... రోడ్డు భద్రతా నిబంధనలు పాటించేలా సమిష్టిగా చైతన్యం తెద్దాం

కళ్యాణదుర్గం ఇంచార్జ్ :కళ్యాణదుర్గం అర్బన్ సి.ఐ యువరాజు మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లహరి పిలుపుజిల్లా ఎస్పీ ఆదేశాలతో కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహనరోడ్డు ప్రమాదాల పర్యవసనాలపై ప్రజలకు అవగాహన చేసి రోడ్డు భద్రతా నియమాలు పాటించడంపై సమిష్టిగా చైతన్యం తెద్దామని కళ్యాణదుర్గం అర్బన్ సి.ఐ యువరాజు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాలతో కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాల పాటింపు వాహన చోదకుల ప్రాణాలకు శ్రీరామ రక్ష అన్నారు. హెల్మెట్ ...సీటుబెల్టు ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ వెళ్లరాదని, తదితర నిబంధనలు పాటించాలన్నారు. ప్రజల్లోకి ఇవన్నీ తీసుకెళ్లడంలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించి రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఏ.ఎం.వి.ఐ లహరి, తదితరులు పాల్గొన్నారు

## మహాత్మునికి ఘన నివాళి

కళ్యాణదుర్గం ఇంచార్జ్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం పట్టణంలో మాజీ ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుస్థానిక గాంధీ చౌక్ లో ఉన్న మహాత్ముని విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి బి. తిప్పేస్వామి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులి

## పంట నమోదు ప్రక్రియను పరిశీలించిన ఆర్డిఓ

కళ్యాణదుర్గం ఇంచార్జ్ :కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వసంత బాబు డివిజన్ పరిధిలోని కంబదూర్ మండలం నందు ఇ-పంట నమోదు ప్రక్రియ ను తనిఖీ చేయడం జరిగినది. ఇ-పంట నమోదు నందు నమోదు చేసిన వివరాలను, పొలం నందు రైతుల సమక్షంలో తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో తహసీల్దార్, కంబదూర్ వారు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కంబదూర్, వ్యవసాయ అధికారులు తదితర అధికారులు పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కి ఘననివాళులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ సెంటర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయాలని అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు మాయమాటలు చెప్పి 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఈ రోజుకి 420 రోజులు పూర్తి అయినా ఏ ఒక్క హామీ అయిన పూర్తిగా చేసిందా అని మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కోకన్వీనర్ రేపాకపూర్ణచంద్రరావు,ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానె రామకృష్ణ మాట్లాడుతూ అమలు గాని హామీలతో అధికారంలోకి వచ్చి, యువత డిక్లరేషన్, విద్యార్థుల డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్, రైతు డిక్లరేషన్, ఎస్సీ డిక్లరేషన్ పేరుతో దేశంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులైన ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లను రాష్ట్రంలోకి తీసుకువచ్చి విస్తృత ప్రచారం నిర్వహించి అధికారం ఒరగబెడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కోలా రాజు,కొల్లం జయ ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహులు, గుంజ ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, అంబటి కర్ర కృష్ణ, చిట్టిమల్ల అనిల్ కుమార్ ,యువజన నాయకులు మొరాల డానియల్ ప్రదీప్, కొలిపాక శివ, కీసర యువరాజు, గిరిజన నాయకులు కల్లూరి శ్రీరాములు, బాడిస నాగరాజు, రావూరి రవి కిరణ్, మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మీ,ప్రియాంక,తెల్లం రాణి తదితరులు పాల్గొన్నారు.

## పరధ్యానంతో డ్రైవింగ్ చేయకు ప్రమాదానికి గురికాకు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :-రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకుమరియు భద్రాచలం రామాలయం ఆటో యూనియన్, బస్టాండ్ ఇన్ గెట్ ఆటో యూనియన్, టాక్సీ స్టాండ్ యూనియన్ రోడ్ సేఫ్టీ భద్రత నియమాలు. పాటించవలసిన జాగ్రత్తలపై 30 వ రోజు అయినందువలన రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య ద్విచక్ర వాహనదారులకు, కార్ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు, బస్సు డ్రైవర్లకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రత పై అవగాహన సదస్సు, వాహనాలు వినియోగించడం, ట్రాఫిక్ రూల్స్ అనుసరించడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, రోడ్డు ప్రమాదాల నివారణకు ఇవి పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, తదితరఅంశాలపైవాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈక్రమంలోకార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు తప్పకుండా పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

## రైతు సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వాలి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి

వీపనగండ్ల )రైతు సంఘం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను బస్టాండ్ దగ్గర రైతులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంఘం వనపర్తి జిల్లాలో రైతు సమస్యల మీద నిరంతరం పోరాటం నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే రైతు సంఘం క్యాలెండర్ ను తీసుకురావడం జరిగిందని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని, పండించిన పంటలకు మద్దతు ధరలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రైతు సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు సిహెచ్ వెంకటయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు ఈశ్వర్, బాలస్వామి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ, నవీన్,శాంతయ్య,రైతులు నక్క విష్ణు, వెంకట్ స్వామి, సోడా వెంకటయ్య, సాయిబాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బాల్రెడ్డి

## కుష్టు వ్యాధి రోగులకు కుష్టు వ్యాధి గురించి అవగాహన డాక్టర్ రాజశేఖర్

వీపనగండ్ల : గ్రామాలలో కుష్టు వ్యాధి ఉన్నవారికి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడిసిన్ అందుబాటులో ఉందని డాక్టర్ రాజశేఖర్ అన్నారు . గురువారం రోజు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన (స్పర్శ) కార్యక్రమంలి ప్రైమరీ హెల్త్ సెంటర్ వీపనగండ్లలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలకు కుష్టు వ్యాధి గురించి తెలుపుతూ ఎవరికైనా స్పర్శ లేని తెల్ల మచ్చలు, ఎర్రమచ్చలు ఏమైనా ఉంటే మీ దగ్గరలో ఉన్న డాక్టర్ను సంప్రదించగలరు కుష్టు వ్యాధి ఉన్నవారికి మెడిసిన్ మన దగ్గర కూడా ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న ల్యాబ్ టెక్నీషియన్ అదేవిధంగా పంచాయతీ సెక్రెటరీ ఏఎన్ఎం రామచంద్రమ్మ మరియు ఆశ వర్కర్లు పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## 1/70 చట్టం జోలికొస్తే ఖబడ్దార్... మన్య ప్రాంతంలో అక్రమ కట్టడాలు బినామీలకు హెచ్చరిక... ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ...

డుంబ్రిగుడ 1/70 చట్టం జోలికి వస్తే ఖబడ్దారని, మన్య ప్రాంతంలో బినామీల పేర్లతో అక్రమ నిర్మాణదారులకు హెచ్చరిస్తున్నామని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తామర్ల సూర్యనారాయణ అన్నారు. మండలంలోని సాగర పంచాయతీ అడప వలస గ్రామ సమీపంలో ఉన్న పారే గడ్డవాగులో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో విచ్చలవిడిగా గిరిజన నేతలు పెద్దపెద్ద లాడ్జీలు, భవనాలు, రిసార్ట్స్ లు, జోరుగా నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ లాలీసీగా రెవెన్యూ శాఖ అధికారులు వ్యవహరించడం వల్ల జోరుగా అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో సహజ వనరులు దోచుకుంటే ఊరుకునేది లేదని, 1/70 చట్టం జోలికి వస్తే రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి ఉన్నా వారిని అంటరాని వారిగా చూడొద్దు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక బసప్ప క్యాంపులో ఆశా వర్కర్ ప్రమీల గ్రామస్తులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వాటికి ప్రస్తుతం మందులు అందుబాటులో ఉన్నాయని అందువల్ల వారిని తక్కువగా చూడరాదని అంటరానివారుగా చూడరాదని ఏదైనా అటువంటి సమాచారాన్ని ఆశా వర్కర్లకు వైద్య అధికారులకు తెలియజేస్తే వైద్యం అందజేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com